
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 3 , సెప్టెంబర్ 2024 16 పేజీలు



## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు



2వ పేజీలో...

- సూర్యాపేట జిల్లాలో అధిక వర్షపాతం నమోదు
- మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం
- ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం
- వర్షాలకు రాష్ట్రంలో రూ.5వేల కోట్లు నష్టం
- రాజకీయాలకు ఇది సమయం కాదు
- జిల్లా సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# వరద వేళ బురద రాజకీయాలొద్దు

ప్రభాతవార్త, సూర్యాపేట



భారీవర్షాలతో రాష్ట్రం జలదిగ్బంధంలో ఉంది. వరదలతో పలుచోట్ల ప్రాణ, ఆస్తి నష్టం సంబవించింది. రహదారులు దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండడంతో జనం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు జరిగిన నష్టంపై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నాం. జరిగిన విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు, వారికి అండగా ఉండేందుకు అన్ని రకాల సహాయక చర్యలను ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాం. వర్షాలకు, వరదలకు జరిగిన నష్టంపై నివేదికలను తెప్పించుకుంటున్నాం. నిద్రాహారాలు మాని తనతో పాటు సహచర మంత్రులు, వరుస సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకునేందుకు కావాల్సిన చర్యలను తీసుకుంటున్నాం. ఈ సమయంలో అందరూ వర్షాలకు నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకునేందుకు కలిసి ముందుకు రావాలే తప్ప వరదల వేళ బురద రాజకీయాలు చేయవద్దని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

2లో...



# మాముళ్ళవ్యవహారాలు బట్టబయలు

-ఎక్సైజ్ శాఖను కుదిపేస్తున్న వార్త పత్రిక కథనాలు

భువనగిరి, ప్రభాతవార్త :

- ఉక్కిరి బిక్కిరికి గురవుతున్న వైన్‌షాపు నిర్వహకులు
- దాడులను నిలువరించడానికి పడరాని పాట్లు పడుతున్న వైన్స్ యజమానులు



2 లో..

## జిల్లాలో20 వేల ఎకరాల్లో
# పంట నష్టం

-నేలకొరిగిన 750 విద్యుత్ స్తంభాలు
-తెగిన 14 చెరువులు -ధ్వంసమైన రోడ్లు
-నష్టపరిహారము అందించేందుకు, రోడ్ల మరమ్మతులకు నిధుల మంజూరుకు మంత్రులు ఉత్తం, కోమటిరెడ్డి హామీ

ప్రభాతవార్త, సూర్యాపేట:

2 లో..



# వరదల వేళ బురద రాజకీయాలొద్దు

ప్రభాతవార్త, సూర్యాపేట :

మొదటి పేజి తరువాయి: సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవరం గ్రామంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలకు జరిగిన పంట, ఆస్తినష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి అందుకు సంబంధించిన నివేదికలను అందజేయాలని ఆదేశించారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం గ్రామ సమీపాన నాగార్జునసాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడి వరి పొలాలు మునిగిపోవడంతో జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. జరిగిన రాష్ట్రాన్ని అంచనా వేసి నివేదికలను అందజేయాలని ఆదేశించారు. ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగిందో, ఆస్తి నష్టం జరిగిందో తెలియజేయాలన్నారు. సూర్యాపేట జిల్లాలో అధిక వర్షపాతం నమోదైన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. 30 సెంటీమీటర్ల వర్షం పడిందని పేర్కొన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ చర్యలను చేపట్టాలన్నారు. విపత్కర సమయంలోనే అదికారులు అందుబాటులో ఉండి ఆదుకుంటే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో అందూటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు. సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ జరుగుతున్న పరిణామాలను తెలుసుకుంటూ ప్రజలను అన్ని రకాలుగా కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో వర్షాలకు జరిగిన నష్టంపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ నాయకులు ఎంపీ రాహుల్‌గాంధీకి వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా వరద బాధితులను ఆదుకునేందుకు సాయం చేయాలని కోరినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాల కారణంగా మృతిచెందిన వారి కటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందించేందుకు నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. పశువులు చనిపోతే రూ.50వేలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.10వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు దెబ్బతిన్న వారి వివరాలను సేకరించి నివేదికలు అందగానే మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు తక్షణ సహాయంగా రూ.5కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు నిధులు ఖర్చు చేయనున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ప్రకటించే నిర్ణయాధికారాన్ని కలెక్టర్‌లకు అప్పగించినట్లు తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి వరద బాధితులకు సాయం చేయాలని సూచించారు. వరదల నేపథ్యంలో జనం ఇబ్బందులు పడుతుంటే అమెరికాలో ఉండి బకాయన ట్విట్టర్లో మెసేజ్‌లు పెడుతున్నారని,మరోకాయన ఫామ్‌హౌస్‌లో ఉండి మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. వరదల సమయంలో బురద రాజకీయాలు మానుకోవాలని, ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు సహకరించాలని, వస్తున్న సమస్యలను అధిగమించేందుకు అంతా కలిసి రావాలని హితవు పలికారు. బెయిల్ కోసం 20 ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్తారు కానీ వరద బాధితులను పరామర్శించేందుకు కుదరడం లేదా అని, ప్రతిపక్ష నేతలను ముఖ్యమంత్రి ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని, తాను కూడా మూడు రోజులుగా నిద్రాహారాలు మాని సమీక్షలు చేస్తూ ప్రజలను ఆదునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరదల సమయంలో కేంద్రం వైపు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఆర్ఎఫ్ ప్రారంభించుకుంటున్నట్లు తెలిపారు. జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆహ్వానించామన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందజేయాలని కోరారు. వర్షాలకు, వరదలకు రాష్ట్రంలో రూ.5కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ఈ మేరకు ప్రాథమిక అంచనా రూపొందించినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరామన్నారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. వరదల నేపథ్యంలో ప్రజలను ఆదుకునేందుకు వారు కూడా సహాయ సహకాలు అందించాలన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని, రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకునేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బట్టబయలవుతున్న మామూళ్ళ వ్యవహారాలు

**-ఎక్సైజ్ శాఖను కుదిపేస్తున్న వార్త పత్రిక కథనాలు**

**-మామూళ్ళ వ్యవహారంపై ఏసీబీ నజర్**

**-ఉక్కిరి బిక్కిరికి గురవుతున్న వైన్‌షాపు నిర్వహకులు**

**-దాడులను నిలువరించడానికి పడరాని పాట్లు పడుతున్న వైన్స్ యజమానులు**

భువనగిరి, ప్రభాతవార్త :

మామూళ్ళ వ్యవహారాలు బట్టబయలు అవుతుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో వైన్‌షాపు నిర్వహకులు కొంతమంది ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు. సమగ్ర వివరాలతో పాటు కళ్ళకు కట్టినట్లు మామూళ్ల వ్యవహారాలు ఏ స్థాయి అధికారికి ఏ సిబ్బంది ద్వారా నెలవారీగా అందుతున్నాయో పూర్తి వివరాలు ఏసీబీ అధికారులకు కొంతమంది వివరించినట్లు సమాచారం. ఇప్పటికే నిబందనలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ బెల్ట్‌షాపులను ప్రోత్స హిస్తున్న కొంతమంది వైన్‌షాపుల చిట్టాలు విజిలెన్స్ శాఖ సేకరించి ప్రత్యేక దాడులకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.



ఇదిలా ఉండగా ... అనధికారిక బార్లను అడ్డగోలుగా నిర్వహించడమే కాకుండా ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ రెండు చేతులా లాబాలను అర్జిస్తున్న నిర్వహకులపై ఉక్కుపాదం మోపేందుకు ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రంగంలోకి దిగేందుకు పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా నెలవారీగా మామూళ్ళు ఇచ్చేటివి ఇస్తున్నప్పటికి తిరిగి బెల్ట్‌షాపులపై ఎలా దాడులు చేస్తారంటూ కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు ఎక్సైజ్ శాఖ అధికారులు చేసే దాడులను నిలవరించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కాగా ... జిల్లాలోని మోత్కూరు, అడ్డగూడూరు, రాజాపేట, మోటకొండూర్, తుర్కపల్లి, వలిగొండ, భువనగిరి తదితర మండలాల్లో ఏ పల్లెల్లో చూసినా, ఏ గల్లీల్లో చూసినా, ఏ కిల్లీకొట్టులో చూసినా బెల్ట్‌షాపుల దుకాణాలే దర్శనం ఇస్తుండడంతో తరుచూ శాంతి భద్రతల సమస్యలకు విఘాతం కలిగిస్తున్న పట్టించుకునే నాదుడే కరువయ్యారు. ఇదిలా ఉండగా .. బెల్ట్‌షాపు నిర్వహకులు వైన్‌షాపుల దగ్గర మద్యం తీసుకునేటప్పుడే ఎమ్మార్పీ రేట్లపై 10 నుంచి 15 శాతం వరకు అధిక రేట్లను వైన్‌షాపు నిర్వహకులు వసూలు చేస్తున్నారని, గత్యంతరం లేకనే మద్యం విక్రయాలలో కల్తీ చేయాల్సిన పరిస్థితులు తప్పడం లేదని కొంతమంది బెల్ట్‌షాపు నిర్వహకులే బాహటంగా పేర్కొంటుండడం గమనార్హం. కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పీ రేట్లను అధిగమించవద్దని ప్రభుత్వ నిబంధనలను స్పష్టంగా ఉన్నప్పటికి ఎవ్వరి మామూళ్ళు వారికి ఇస్తున్నాం .. తమను ఎవ్వరూ ఏమీ చేయలేరన్న ధీమాతో బెల్ట్‌షాపులను ప్రోత్స హిస్తూ వైన్‌షాపుల్లోనే రిటైర్, హోల్‌సెల్ కౌంటర్‌లన్ని ఏర్పాటు చేస్తూ బజర్దస్తిగా అధిక ధరలకు ఖజానా అంటగడుతూ అందిన కాడికి దోచుకుంటున్న ఫిర్యాదులు ఎక్సైజ్ అధికారులకు వెళ్ళినా ఏ నాడు వైన్‌షాపు నిర్వహకులపై దాడులు చేయడానికి సాహసం చేయలేకపోవడం పట్ల ఆ శాఖ అధికారుల పనితీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ప్రధాన పుణ్యక్షేత్రాలకు సమీపంలో అడ్డగోలుగా నిబంధనలకు విరుద్దంగా బెల్ట్‌షాపులను నిర్వహించడమే కాకుండా కొంతమంది బెల్ట్‌షాపు నిర్వహకులు ఖరీదైన మద్యం సీసాల డక్కాలను తీసి లో క్లాస్ మద్యాన్ని కలుపుతూ మద్యం ప్రియుల నుంచి అందిన కాడికి గుంజుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకవైపు కల్తీ మద్యం, మరోవైపు ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఇటు వైన్‌షాపు నిర్వహకులను, అటు బెల్ట్‌షాపు వ్యాపారస్తులపై ఏ నాడు ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు చేసిన పాపాన పోలేదన్నట్లు స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు దుమ్మెత్తి పోస్తున్నారు. రహదారులకు సమీపంలోనే కొనసాగుతున్న దాబాల్లో లైసెన్స్‌లు కలిగిన పర్మిట్ రూంల తరహాలో సిట్టింగ్‌లు కొనసాగిస్తున్నా షాపు నిర్వహకులపై దృష్టి సారించకపోవడం వెనుక ఎక్సైజ్ శాఖ అధికారులే నెలవారీ మామూళ్ళు ఏ మేరకు అందుతున్నాయో ఇట్లే అవగతం అవుతుంది. వరుస కథనాలతో ప్రభాతవార్త మద్యం కల్తీ విక్రయాలతో పాటు ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యవహారాలపై వెలుగులోకి తెస్తుండడంతో ఆబ్కారీ శాఖ ఉక్కిరిబిక్కిరికి గురవుతుంది. ఎప్పుడు రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ అధికారులు అకస్మిక తనిఖీలు చేస్తే నెలవారీగా అందుతున్న మామూళ్ళ చిట్టాల వ్యవహారం ఎక్కడ తేటతెల్లమవుతుందోనని స్థానిక ఎక్సైజ్ శాఖలోని కొంతమంది అధికారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. వైన్‌షాపునిర్వహకుల నుంచి ప్రతి నెల ఎవరి ద్వారా ఏ ఏ స్థాయి శాఖల అధికారుల ఎంత మొత్తంలో మామూళ్లు చేరుతున్నాయో అటు విజిలెన్స్ శాఖ, ఇటు ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని అటు ఎక్సైజ్ శాఖలో పనిచేసే కొంతమంది అధికారులకు, ఇటు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ బెల్ట్‌షాపులను ప్రోత్స హిస్తున్న కొంతమంది వైన్‌షాపు నిర్వహకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లు సమాచారం.

# జిల్లాలో 20 వేల ఎకరాల్లో పంట నష్టం

ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో జిల్లా జలమయమైంది. ఎక్కడ చూసినా వరద నీరు కనిపించింది. ఇంత పెద్ద భారీ వర్షాలను ఈ మధ్య కాలంలో ఎప్పుడు చూడలేదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుత పరిస్థితి నుంచి బయటపడేందుకు కొంత సమయం పడుతుంది. జిల్లాలో 20 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు నిర్ధారించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారము మంజూరు చేస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. 11 రోడ్లు ధ్వంసం కాగా శాశ్వత మరమ్మతులకు 22 కోట్లు అవసరమవుతాయని, త్వరలో మంజూరు చేయించి మరమ్మతులు చేయిస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండిపడి వరి పొలాలు మునిగిపోవడంతో వారం రోజుల్లో గండ్లు పూడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తం హామీ ఇచ్చారు. గండ్లు పడడంతో 3 వందల ఎకరాలు నీట మునిగాయి. వరదల కారణంగా జిల్లాలో ఇద్దరు మృతి చెందారు. ఏడు ఇల్లు పూర్తిగా కూలిపోగా 27 ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఏడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్తగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వరదల నుంచి కాపాడేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అధికారులు జాగ్రత్త పడ్డారు. ఏడు పశువులు మృతి చెందాయి. 14 చెరువులు కోతకు గురయ్యాయి. పలు చెరువులు అలుగులు పోశాయి. జిల్లాలో 11 రోడ్లు ధ్వంసం అయ్యాయి. శాశ్వతం మరమ్మతులకు 22 కోట్లు అవసరమైనందున మంజూరు చేయించి మరమ్మతులు జరిపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. 750 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడడంతో సిబ్బంది వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేశారు. 150 ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయని ప్రాథమిక నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ధ్వంసమైన రోడ్లపై అధికారులను నివేదికలు అందించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. నివేదికలు అందగానే నిధులు మంజూరు చేయించి రోడ్ల మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కోదాడలో అతి భారీ వర్షం కురవడంతో పెద్ద ఎత్తున రోడ్లు దెబ్బతిన్నాయి. చెరువుల కట్టలు తెగినవి. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మద్దిరాలలో 450 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా సగటున 160 మిల్లీమీటర్ల వర్షం కురిసింది అని అధికారులు తెలిపారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి పంపారు. సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై నిలిచిపోయిన రాకపోకలు సోమవారం మధ్యాహ్నం నుండి తిరిగి పునరుద్ధరించారు. జలమయమైన కోదాడలో పరిస్థితి ఇప్పుడిప్పుడే అదుపులోకి వస్తుంది. రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పరిస్థితిని అదుపులోకి తెస్తున్నారు. ఇది ఇలా ఉండగా సోమవారం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి వరద ప్రాంతాలను పరిశీలించారు. కోదాడ పట్టణంలో దెబ్బతిన్న వరద ప్రాంతాలను పరిశీలించి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందజేయాలని కోరారు. చిలుకూరు మండలం నారాయణపురం చెరువు గండిపడటంతో పరిశీలించారు. హుజూర్నగర్ పట్టణంలో వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. మఠంపల్లి మండలం చౌటుపల్లి చెరువుకు గండి పడింది. మఠంపల్లిలో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. అదేవిధంగా చింతలపాలెం మండలంలో దెబ్బతిన్న వరద ప్రాంతాలను పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

నాగార్జునసాగర్ 02 ప్రభాతవార్త

ఆకాశంలో అరుదుగా కనిపించే దృశ్యం నాగార్జునసాగర్ డ్యాంపై ఆవిష్కృతమైంది. రంగుల హరివిల్లు పర్యాటకులను కనువిందు చేసింది. పిల్లలు పెద్దలు దృశ్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ డ్యాం 26 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఎగువద ప్రాంతంలోని అలమెట్టి జూరాల శ్రీశైలం ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండుకుండలా తలపిస్తున్నాయి. అక్కడ ప్రాజెక్టులు అన్ని గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడదల చేస్తున్నారు. సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా జాలువారుతున్న కృష్ణమ్మ జల సవ్వడిలను పర్యాటకులు వీక్షిస్తున్న సెల్ఫీలు ఫోటోలు దిగి ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ జలశయానికి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. 5.42.279 క్యూసెక్కులు కాగా అవుట్ ప్రస్తుతం 5.42.279 క్యూసెక్యులుగా కొనసాగుతుంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 588.90 అడుగులకు చేరింది. దీంతో సాగర్ డ్యాం అధికారులు అప్రమత్తమై సాగర్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా ఆరు గేట్లను పది అడుగుల మేర 20 గేట్లు 15 అడుగుల మేర ఎత్తి 5.06.248 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 2019లలో ప్రాజెక్టుకు 7.50.000 క్యూసెక్కుల గరిష్ట స్థాయి వరద నీరు రాగా ఐదేళ్ల తర్వాత నేడు 5 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.

# సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగు లాభదాయకం : ఎమ్మెల్యే కుంభం





బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగు ఎంతో లాభసాటిగా ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలో మహదేవపురం గ్రామంలో బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రీట్రేట్ సెంటర్ ఆధ్వర్యంలో పంట దిగుబడి పెంచేందుకు ఒకరోజు రైతులకు ఉచిత శిక్షణ కార్యర్కమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రీయ పద్ధతి ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులు తమ అవలంభిస్తున్న విధానాలను రైతుకలు తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ధ్యానశక్తితో పండించే విధానాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేసు_ౖందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏక కాలంలో రూ.లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి, మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, గోళి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, దండెం ప్రభాకర్, గాండ్ల రమేష్, సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, అగ్రికల్చర్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగం కో-ఆర్డినేటర్ బికె.సుమంత్, బికె.మనిషా, బికె.చంద్రభద్ర, బికె.శ్యాం ప్రతాప్, బికె.శశికాంత్, బికె. మహేంద్ర, మన్నె బాలరాజు, ఆలేటి కొండల్, బద్దం వాసుదేవరెడ్డి, కందడి భూపాల్‌రెడ్డి, వెంగల భూపాల్‌రెడ్డి, శివారెడ్డి, ఆంజనేయులుగౌడ్, కర్ణాకర్‌రెడ్డి, రవీందర్, సురేందర్, డండెం జాంగీర్, శేఖర్‌రెడ్డి, మధు, గంగయ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిపి సుదీర్‌బాబు





చౌటుప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు, ప్రయాణికులు అ ప్రమత_్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషరేట్ సిపి సుదీర్‌బాబు అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా సోమవారం మండలంలో పర్యటించారు. మల్కాపురం చెరువు, పంతంగి టోల్‌గేట్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వర్షపు నీటి ప్రవాహం, రోడ్ల పరిస్థితి తదితర అంశాలపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల మూలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలన్నారు. అవసరమైతేనే రోడ్లపైకి రావాలని, లేని పక్షంలో ఇండ్లల్లోనే ఉండాలన్నారు. వరదల మూలంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. టోల్‌గేట్ వద్ద ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సమయంలో రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సిసి టీవీల నిర్వాహణ వంటి అంశాలను అధికారులతో సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతల సిబ్బంది ఎల ంలవేళలా అప్రమత_్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను, మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజేష్ చౌహాన్, ఎపిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధ కుమార్, పలువురు ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు తదితరులున్నారు.

# మూసీ ప్రక్షాళన చేపట్టి గోదావరి,కృష్ణా జలాలను అందించాలని నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మూసీ ప్రక్షాళన చేసి ప్రత్యామ్నయంగా కృష్ణా, గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న వలిగొండ మండల కేంద్రవంలోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన-గోదావరి, కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా కో-ఆర్డినేటర్ కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని మగ్దుంపల్లి గ్రామంలో వేధిక సభ్యులు రైతులతో కలిసి సదస్సును జయప్రదం చేయాలని రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ నాడు మూసీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని సగం మండలాల ప్రజలకు సాగు, తాగునీరు అందించిన జీవధారగా ఉండేదని, నేడు పాలకుల తప్పుడు విధానాలతో, పట్టి పట్టని విధానాలతో నేడు పరిశ్రమల కాలుష్యంతో మురికి కూపంగా మారి ప్రజల, రైతుల వృత్తిదారుల ప్రాణాలను హరించే విష కాలుష్యంగా మారిందన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతం వెంట 12 వేలకు పైగా పరిశ్రమల నుంచి వెలువడే పారిశ్రామిక వ్యర్థాలు, హైద్రాబాద్ నగర డ్రైనేజీ నీళ్లు మూసీలో కలవడం వల్ల మూసీ నీరు మొత్తం కలుషితమవుతుందన్నారు. ఈ నీళ్లతో ఉన్న రసాయనాలు, వ్యర్ధ పదార్ధాలు పంటలోకి చేరి ఆ పంటలను మనము తినడం వల్ల అనేక అనారోగ్యాల పైన, జీవన విధానం పైన ప్రభావం చూపుతుందన్నారు. క్యాన్సర్, చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతూ మూసీ రపాంత ప్రజలు తమ జీవితాలను కోల్పోతున్నారన్నారు. మూసీ జల కాలుష్యం నుంచి ప్రజలు, జీవరాసులు, జలచరాలు విముక్తి చెందాలంటే మూసీని ప్రక్షాళన చేసి గోదావరి, కృష్ణా జలాలను అందించాలన్నారు. బునాదిగాని కాలువను, ఇతర పెండింగ్లో ఉన్న కాలువలను వెంటనే పూర్తి చేయాలని, కాలువల్లో భూములు కోలో ్పయిన రైతాంగానికి నష్ట పరిహారం చెలి ంచాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూరు, ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూరు మండాలకు చెందిన వారితో ప్రాంతీయ సదస్సు నిర్వహించనున్నామని, అధిక సంఖ్యలో రైతులు, కూలీలు, వృత్తిదారులు, కాలుష్యాన్ని వ్యతిరేకించే మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యర్కమంలో వేధిక నాయకులు గాడి శ్రీనివాస్, కందాడి దేవేందర్, బండారి శ్రావణ్, రైతులు గోరుకంటి శ్రీశైలం, మాద సంపత్, బండారి బుచ్చిరాములు, పెరమళ్ల చంర్ధయ్య, కాసాని అయిలయ్య, జూపల్లి నర్సింహా, డప్పు స్వామి, సుంచు రాజేష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### తప్పిపోయిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడు చింతలపల్లికి చెందిన మేడిపల్లి రాజయ్య(58) గత ఆగస్టు 30వ తేదీన బీబీనగర్‌లోని తన అక్క ఇంటికి వెళ్తున్నాని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి నేటి వరకు ఆచూకీ లభించడం లేదని పేర్కొంటూ తప్పిపోయిన వ్యక్తి కుమారుడు మేడిపల్లి యాదగిరి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి వెళ్లిన నాటి నుంచి ఫోన్ పనిచేయడం లేదని తెలిపారు. ఈ మేరకు బీబీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

### సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరప్రసాదమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యర్కమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, పంజాల వెంకటేశం, సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల ఆంజనేయులుగౌడ్ తదితరులున్నారు.

### పెరుమాండ్ల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి సోమవారంను పురస్కరిచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, పట్టణ ప్రముఖులు సామిడి రాఘవరెడ్డి, నామని వీరేశం, కలకుంట్ల శివ, పద్మరుషి, ఎన్నెం బాలరాజు, కర్నాటి జనార్ధన్, సుంకి రవి, రుద్ర యాదగిరి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ 53వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పట్టణ అధ్యక్షులు తోర్పునూరి లింగస్వామి, మండల నాయకులు పెద్దగోని లింగస్వామి, ప్రశాంత్, పల్చం శ్రీకాంత్, చీమకండ్ల మధు, కునూరు శ్రీకాంత్, రాజు, మహేష్, నరేష్, రాజు, శ్రీశైలం, శివ, రేహాన్, అంజి, బాలరాజు, నరసింహా, సాయి తదితరులున్నారు.

# రాకపోకలు పునరుద్ధరణ

-తగ్గిన వరద ప్రవాహం

-జలకలను సంతరించుకున్న చెరువులు

**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెం చౌదరి చెరువు నిండి అలుగు పోయడంతో ఆదివారం రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వర్షం ఆగిపోవడంతో వరద ప్రవాహము తగ్గింది. దీంతో రాకపోకలు పునరుద్ధరణ జరిగింది. చెరువు అలుగు పోయడంతో వరద నీరు నడిగూడెం ఎస్సీ, బీసీ కాలనీలోకి ప్రవహించింది. ఇళ్లల్లోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు స్పందించి వెంటనే నీటి మళ్లింపు కార్యక్రమానికి పూనుకోవడంతో కొంతమేరకు నీటి ఒరవడిని ఆపగలిగారు. లేనిపక్షంలో మరికొన్ని ఇళ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు నష్టపోయేవారు. రెండు మూడు చోట్ల రహదారులను తవ్వి నీటిని నడిగూడెం సారంగేశ్వర చెరువులోకి పంపేలా చర్యలు తీసుకున్నారు. అలుగు వరద నీటిని సారంగేశ్వర చెరువుకు మళ్లించారు. రామాపురంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన మర్రిచెట్టు కూలిపోయింది. రామాపురం చెరువు అలుగు పోసింది. సిరిపురం గ్రామం ముందు అలుగు పోయడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వరద నీటికి వందలాది ఎకరాలు నీట మునిగాయి. చాకిరాల, రత్నవరం గ్రామాల వద్ద బ్రిడ్జిలపై నీరు పొంగిపొర్లింది. దీంతో



పక్కనున్న వరి పొలాలన్నీ మునిగిపోయాయి. మండలంలోని చెరువులన్నీ జలకలను సంతరించుకున్నాయి. అధికారులు రెండు రోజులుగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నడిగూడెం చెరువు అలుగు పోయడంతో ఎస్సి, బీసీ కాలనీవాసులకు నష్టం జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. వరద ప్రవాహం తగ్గడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నాయి. చెరువులు అలుగులు పోస్తున్నాయి. వందలాది ఎకరాలు నీట మునిగినందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

# వరద బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి



కోదాడ ప్రభాతవార్త :

వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి తెలిపారు. గత రెండు రోజులుగా విస్తారంగా కురిసిన వర్షాలకు నష్టపోయిన నియోజకవర్గ పరిధిలోని వరద ప్రభావిత ముంపు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. కోదాడ మండలం పరిధిలోని వరద తాకిడికి కొట్టుకుపోయిన తొగరాయి వంతెన, మున్సిపల్ పరిధిలోని తుమ్మర శ్రీరంగాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి వరద ముంపు పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ .. కోదాడ నియోజకవర్గం పరిధిలోని ముంపుకు గురై పంట నష్టపోయిన రైతులు, వర్షం కారణంగా ఇల్లు కోల్పోయిన వారు ఎవరూ అధైర్యపడవద్దని, ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, పంట నష్టపరిహారం, గేదెలు నష్టపోయిన వారికి రూ.50వేలు, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షలు ప్రభుత్వ సహాయం అందించనున్నట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో సాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు అమరనాయిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు అధ్యుడు వైఎస్సార్

కోదాడ ప్రభాతవార్త:

రెండు తెలుగు రాష్ట్రాలలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలకు అధ్యుడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రధాన రహదారిపై ప్రమీల టవర్స్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలామలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా మొయినుద్దీన్, నెమ్మాది దేవమని, రావెళ్ళ కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, మేకపోతుల సత్యనారాయణ, చందు



సత్యనారాయణ, చింతపండు నరసింహారావు, పసుపులేటి నరసింహారావు, పోతురాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ కోర్టును పరిశీలించిన జిల్లా జడ్జీ

**కోదాడ, ప్రభాతవార్త :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో స్థానిక కోర్టు భవనం లోపలికి వరద నీరు చేరడంతో పలు కేసులకు సంబందించిన ఫైల్స్ తడిసి ముద్దయ్యాయి. కాగా సోమవారం సూర్యాపేట జిల్లా గోవర్ధన్‌రెడ్డి, సబ్ జడ్జీ శ్యాంకుమార్‌తో కలిసి కోర్టును సందర్శించి తడిసిన ఫైల్స్‌ను పరిశీలించిన భారీ వర్షాల నేపథ్యంలో కోర్టు భవనంలోకి వరద నీరు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోర్టు సిబ్బందికి సూచనలు చేశారు. కోదాడ కోర్టులో నెలకొన్న పరిస్థితులను హై కోర్టు వారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జీ భవ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, శరత్‌బాబు, ఉయ్యాల నరసయ్య, మంద వెంకటేశ్వర్లు, నవీన్‌కుమార్, కోదూరు వెంకటేశ్వర్లు, అబ్దుల్‌రహీం, పాషా, కరీముల్లా, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

మునగాల, ప్రభాతవార్త :



మండల పరిదిలోని కలకోవలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలకోవ గ్రామశాఖ ఆధ్వర్యం లో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ .. వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అన్నారు. కలకోవలో కాంగ్రెస్ బలోపేతంతో పాటు వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి ఆశయన సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పనస శంకర్, మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు, మాజీ ఎంపీటీసీ గన్న భవాని నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్‌గౌడ్, సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, పనస చిన్న శ్రీను, కడుమల వీరయ్య, దొంతగాని రవి, పనస పెద్దశ్రీను, జూకరి ప్రవీణ్, కడుముల వెంకటేశ్వర్లు, చిర్రా శ్రీను, పనస సైదులు, మునగలేటి చంద్రశేఖర్, పనస పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## కోదాడ మాజీ ఎంపీపీ మృతి

కోదాడ, ప్రభాతవార్త :



కోదాడ మాజీ ఎంపీపీ పిడమర్తి రమేష్‌బాబు సోమవారం అనారోగ్యంతో మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మృతిచెందారు. రమేష్‌బాబు రాజకీయాల్లో వార్డు సభ్యుడిగా, గ్రామ ఉపసర్పంచ్, కోపరేటివ్ చైర్మన్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్‌గా గణపవరం గ్రామాన్ని కోదాడ ఎంపీపీగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి ప్రజలకు వారు విశేష సేవలు అందించారని పలువురు కొనియాడారు. కుల మతాలు పార్టీలకు అతీతంగా అందరికి కల కలుపుకొని ఆప్యాయంగా ఉంటూ ఎందరికో స్పూర్తిగా నిలిచారని అన్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు గ్రామ మాజీ సర్పంచ్ పొట్ట విజయ్‌కిరణ్, వివిధ పార్టీల నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## వరద బాధితులను ఆదుకోవాలి

-రైతులకు నష్టపరిహారము చెల్లించాలి

-బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు పడ్డ గండిని పరిశీలించారు. వరద కారణంగా పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే వరద నష్టాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్టాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నివాసాలు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి పునరావాస చర్యలను ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు

నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల దృశ్యా గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలియజేయశారు. ఇందులో భాగంగా కాగితాల రామ చంద్రపురంలో ఉచిత వైద్యం ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. భారీ వర్షాల దృశ్య ప్రతి ఒక్కరూ కాచి చలార్చిన నీళ్ల వాడాలని, వేడివేడి ఆహారం భోజించాలని, మాంసాహారం తాత్కాలికంగా మానివేయాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుదర్శన్, మహేశ్వరి, కృష్ణమూర్తి, రమాదేవి, గీత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

..ఎస్ఐ యాదయ్య

చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):

గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య అన్నారు. పోలీస్ యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపం ఏర్పాటు చేసే స్థలంకోసం సంబంధిత శాఖలవారితో అనుమతులు తీసుకోవాలని అన్నారు.గణేష్ మండపాలకోసం విద్యుత్ శాఖవారి అనుమతితో కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల నిర్వాహకులు మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించేవారి వివరాలు ,ఫోన్‌నెంబర్‌లను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని,అధికశబ్ద కాలుష్యం చేసే స్పీకర్లు నిషేధంఅని ,మండపాల వద్ద రాత్రి 10 గంటలవరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని



అన్నారు.గణేష్ మండపాల ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు.మండపాల వద్ద 24 గంటలు వాలంటీర్ ఉండేలా చూడాలని,భక్తుల సౌకర్యంకోసం వాలంటీర్లను నియమించాలని, మండపాలవద్ద మద్యం, అసభ్యకర నృత్యాలు,అన్యులను కించపరిచే విధంగా చేయడంవంటివి చేయవద్దని ,పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని,పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సంతకం చేస్తారని అన్నారు. మండపాల్లో అనుమానాస్పదంగా వస్తువులు,వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగేలా డిజెలు వాడవద్దని ,విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు ,ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలుగకుండా స్పీకర్ బాక్స్‌లను వినియోగించుకోవాలని తెలిపారు.




# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుక లను పొనగంటి రాము ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి పేద బడుగు ,బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని,రైతు బాంధవుడని పేర్కొన్నారు.ఆయన హయాంలో ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్ ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించారని ,ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్సార్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గోవింద్ శివ, కొప్పుల ఆర్‌కె, పాల్వాయి అనిల్,కొప్పుల శ్రీనాథ్,ఎండి జావిద్ ,సల్మాన్,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కంఠమహేశ్వరస్వామి పండుగ

వారం రోజుల పాటు జరిగిన ఉత్సవాలు

మాజీ జడ్పీటిసి మాద యాదగిరి రూ.50వేల విరాళం

**కట్టంగూర్, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త** మండలంలోని ఈదులూరులో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకంఠ మహేశ్వరస్వామి,వనం మైసమ్మ, రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం కంఠ మహేశ్వరస్వామి సురమాంబ కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున గౌడ కుటుంబాలు పాల్గొని తమ కులదైవమైన శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి రూ.50వేలను ఆలయ కమిటీ వారి విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి అయితగోని నారాయణ, మాజీ ఎంపిటిసి చింత వెంకటేశ్వర్లు ,గౌడ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల వెంకన్నగౌడ్, గౌడ సంఘం నాయకులు గుడుగుంట్ల రామస్వామి గౌడ్, గుడుగుంట్ల బుచ్చిరాములుగౌడ్, దండెంపల్లి కృష్ణయ్య గౌడ్, గాజుల శ్రీనివాస్‌గౌడ్,గుడుగుంట్ల యాదగిరి, బందారపు అచ్చాలు,దేశిని రామకృష్ణ,వనస యాదయ్య, పోలగోని వెంకన్న, గాజుల కల్యాణ్‌కుమార్, గాజుల రవికుమార్, పోలగోని లింగస్వామి,దండెంపల్లి అంజయ్య, సముద్రాల రామకృష్ణ,గుడుగుంట్ల వెంకన్న, దండెంపల్లి సత్తయ్య,దండెంపల్లి సైదులు,బూరుగు తిరుమలేష్‌గౌడ్,గుడుగుంట్ల నగేష్‌తోపాటు పెద్దఎత్తున



గీత కార్మికులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి: మాద

శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పేర్కొన్నారు. ఈ మేరకు శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీకి రూ.యాభైవేలను అందజేశారు.ఈకార్యక్రమంలో అయితగోని నారాయణ,చింత వెంకటేశ్వర్లు,బూరుగు శ్రీను, మిట్టపల్లి శివశంకర్,మద్దెల వెంకన్న,యర్కల లక్ష్మీనారాయణగౌడ్,మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌డిఓ అధికారి సందర్శన

మండలస్థాయి సిబ్బందితో సమీక్షా



**కట్టంగూర్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త** జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్‌డిఎ) ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి సోమవారం కట్టంగూర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించారు.ఈసందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో తప్పనిసరిగా ఫారంపాండ్స్ పనులు జరగాలని సూచించారు. తప్పకుండ అన్ని గ్రామాలలో సీరియస్ లేబర్‌ను గుర్తించి పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, సమన్వయంతో పని చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎపిఓ కె.రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు

సంపూర్ణంగా తాకిడి

ప్రాజెక్టు నిండటంతో ఆయకట్టు రైతుల ఆనందం



**డిండి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త** డిండి ప్రాజెక్టులో భారీగా వరద నీరు వస్తోంది. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో డిండి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరుతోంది. సోమవారం సాయంత్రం వరకు కూడా భారీగా ఇన్‌ఫ్లో వస్తుంది. దాదాపు 50వేల క్యూసెక్కుల నీరు వస్తుంది. ఉదయం ప్రాజెక్టు డి శ్రీనివాస్, ఎఈ ఫయాజ్, సిబ్బంది కరుణాకర్‌తో కలిసి డిండి ప్రాజెక్టు చుట్టూ తిరిగారు. కట్టపైకి ఎవరుకూడా వెళ్లకుండా చూసే విధంగా పోలీస్‌లు చూడాలని ఈమేరకు డిండి ఎస్ఐ రాజుకు వారు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎస్ఐ అక్కడ పోలీసులను ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా డిండి ప్రాజెక్టు వద్ద సందడి నెలకొంది. పెద్దఎత్తున పర్యాటకులు వచ్చి వరదనీరు వస్తుండటంతో చూసేందుకు పెద్దఎత్తున వస్తున్నారు. అదేవిధంగా ప్రాజెక్టులోకి భారీగా నీరు రావడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటలకు నీళ్ల వస్తాయా రావా అన్న సందేహంతోఉన్న రైతులకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో రైతన్నల కల్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. అదేవిధంగా మత్స్యకారులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర



పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, ఉప్పు భద్రయ్య, ఎం.ఎ.ఖయ్యూం, నల్ల నర్సింహ, మొగుదాల రమేష్‌గౌడ్, డిల్లీ చంద్రకళ, చింతల సాయిలు, కాంకెట్టి భాస్కర్‌గుప్తా, ఎండి.హస్నుబాయి, బద్రి గాలయ్య, చెక్క లింగస్వామి, రావకొండ భార్గవ్, ఊదరి యాదయ్య, మాదని గోపాల్, కందగట్ల చరణ్ తదితరులున్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భారీ వర్షాలతో ప్రజలకు జరిగిన నష్టాల చర్యలపై కొండమల్లేపల్లి మండల ప్రత్యేకాధికారి విజయేందర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలతో గ్రామాలలో జరిగిన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, ఇండ్లు, వ్యవసాయ పంట నష్టం, పశువులు, బర్రెలు నష్టం జరిగితే వివరాలు సేకరించాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయ జరగకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు వీధులను శుభ్రపర్చి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అభివృద్ధి పరంగా ఎమైనా సమస్యలు ఉంటే నేరుగా తనతో సంప్రదించాలని పేర్కొన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీవో సీఎస్‌రావు, ఈవో దాకునాయక్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేతన్నల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**చండూరు,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):** నేతన్నల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు,చండూరు మాజి సర్పంచ్ కోడి గిరిబాబు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నకు చేయూత కింద రూ.90 కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా సోమవారం చండూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.చేనేతల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మరిన్ని పథకాలు ,ప్రయోజనాలు చేకూరనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున కార్మికులు హాజరయ్యారు.సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ,సిపిఎస్ గౌరవాధ్యక్షులు రాపోలు ప్రభాకర్,కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీను,మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు గంజి భిక్షమయ్య,రాపోలు వెంకటేశం, జూలూరు వెంకటేశం, పులిపాటి గోపయ్య,ఏలె సుధాకర్,కర్నాటి సద్గురు, చిట్టిపోలు అంజయ్య ,గంటి శ్రీను, గుర్రం అంజయ్య, సంగెపు మల్లేష్, గుండు సంతోష్, రావిరాల రాజు, రాఘవేంద్ర, కర్నాటి యాదయ్య, నగేష్, శ్రీనివాస్, వెంకటేశం, భాస్కర్, విజయ్, రవి, వెంకన్న, రాజు,రవి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు వార్త

## బిసి కులగణన చేపట్టాలి

...కలెక్టరేట్ ముట్టడి



**చండూరు,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):** బిసి కుల గణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం,విద్యార్థి సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుల గణన చేపట్టి,బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని వారు డిమాండ్ చేశారు.సమగ్ర కుల గణన చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి విద్యార్థి పక్షాన డిమాండ్ చేస్తున్నామని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల మధుయాదవ్ అన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్ గౌడ్, బిసి నాయకులు శివ,వంశి కృష్ణ,హేమంత్,నవీన్‌చంద్ర ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

...గాంధీజీ ఫౌండేషన్



**చండూరు,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):** రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా సోమవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 9వ నెల సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి అరుణ మాట్లాడుతూ తాము జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని తెలిపారు.ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి,బోడ యాదయ్య, ఋషిపాక యదగిరి, గణేష్,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

...ప్రజలకు అందుబాటులో ఉండాలి

...మండల ఏడిఏ వేణుగోపాల్



**మర్రిగూడ,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు అందుబాటులో ఉండాలని మర్రిగూడ మండల అధికారి ఏడిఏ వేణుగోపాల్ అన్నారు.మర్రిగూడ ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బంది, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూసిఐ పాల్గొన్నారు. అంతకుముందు అధిక వర్షాలకు నీరు నిల్వ ఉన్న ,వడలిపోయిన పత్తి చేలను మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ వట్టిపల్లి గ్రామంలో క్షేత్ర పర్యటన చేశారు.పత్తి చేనులో నీరు పారద్రోలి కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి ,అదేవిదంగా యూరియా 2 గ్రాములు లేదా పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని,దీనివల్ల వర్షాల వల్ల వచ్చే వడలు తెగులు అరికట్టవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపిడివో జెని మున్నయ్య, సూపరింటెండెంట్ యకూబ్ నాయక్,ఎంపిఓ రవి, ఎపివో ఇన్చార్జ్ ఈసి వివేక్ ,ఎటిఎం ప్రభాకర్,ఆర్‌డబ్ల్యూసి వెంకటేశ్వర్లు,ట్రాన్స్‌కో రాజేష్,పిఆర్ ఏఈ యశ్వంత్, మర్రిగూడ పంచాయతీ కార్యదర్శి యూసఫ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లు,,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్

..ఎమ్మార్పిఎస్ టిఎస్ మండలాధ్యక్షులు సైదులు

**చందంపేట,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):** ఎస్‌సి,ఎస్టీ ,బిసి మైనార్టీ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస వసతులు కరువయ్యాయని ఎమ్మార్పిఎస్ టిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు ఆరోపించారు. నిజామాబాద్‌లో ఎస్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ సౌకర్యం సరిగ్గా లేక పురుగుల అన్నం పెట్టడంతో వారు అస్వస్థకు గురి అయ్యారని ,గురుకుల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో



గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా తయారు అయ్యాయని, ఉపాధ్యాయులు బీర్లు తాగడం,నిద్రపోయిన విద్యార్థులను ఎలుకలు కరవడం,అన్నంలో పురుగులు జరుగుతుందని ,ఇదేంటని అడిగితే కులం పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. అలా ప్రవర్తించే యాజమాన్యాన్ని వారి విధులనుండి శాశ్వతంగా తొలగించాలని సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కులం పేరుతో విద్యార్థులను భయాందోళకు గురిచేసిన ఉపాధ్యాయులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని,విద్యార్థులకు ఉపాధ్యాయులతో క్షమాపణ చెప్పించాలన్నారు.

## మర్రిగూడ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

...డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**మర్రిగూడ,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



మర్రిగూడ 30 పడకల ఆసుపత్రిని నల్లగొండ డిఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపై సిబ్బందికి అవగాహన కలిగించారు.ఆసుపత్రి అంబులెన్స్ కండీషన్‌ను తానే స్వయంగా డ్రైవింగ్ చేసి పరీక్షించారు.అనంతరం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ పిహెచ్‌సి ఆసుపత్రిని రెండు మూడు వారాల్లోగా ఇక్కడినుండి తరలించడానికి ఉన్నతాధికారులతో మాట్లాడి స్పష్టతను తీసుకొస్తామన్నారు. అదేవిదంగా ఆసుపత్రిలో మెడిసిన్ సప్లై పూర్తి స్థాయిలోఅందడంలేదన్న ఆరోపణలపై రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటి డిఎంహెచ్‌వో డా.రవి, డా.దీపక్, డా.శంకర్‌నాయక్, డా.సుమన్,ఎఎన్‌ఎంలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్,కాస్మొటిక్స్ చార్జీలు పెంచాలి

**చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే మోటార్ సైకిల్ యాత్ర సోమవారం చింతపల్లి మండల కేంద్రానికి సోమవారం చేరుకుంది. ముందుగా డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పసూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్,కాస్మొటిక్స్ చార్జీలు పెంచాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ యాత్రలు ప్రారంభించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ఈ నెల 10 వలో హైదరాబాద్ ఇందిరా పార్కులో వేలాదిమంది విద్యార్థులతో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం స్పందించేవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ కుంచం కావ్య,కుర్ర సైదా, కొరె రమేష్,మస్కు రవీందర్, జగన్, వీరన్న ,సాయి,పావని,మౌనిక, స్పందన, రవి, కిరణ్, సంపత్, నవదీప్,ప్రవీణ్,న్యూమాన్,ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.



## దివంగత సిఎం వైఎస్ఆర్ సేవలు మరువలేనివి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్య, వైద్య, ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఉమ్మడి రాష్ట్రంలో సిఎంగా వైఎస్ఆర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరక్టర్ ఏదుల్ల అజిత్‌రెడ్డి, నాయకులు పొట్లపల్లి రవి, ఏర్పుల నరసింహ, భైరవోని బిక్షం, బుంగపట్ల తిమ్మయ్య, ఏర్పుల వెంకన్న, కురు ఈదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతి తిరుమలేష్, పొట్లపల్లి లింగస్వామి, ఈరటి మహేష్, గుండెపురి తిరుమలేష్, గుండెబోయిన శంకరయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

చిట్యాల, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:



జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్‌కట్‌చేసి అనంతరం పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిట్టరమేష్, జిట్ట శేఖర్, బొప్పని లవకుమార్, కొర్రపోలు స్వామి, ప్రసాద్, సాయి, రవి, ఉశిరం, నాగార్జున, ప్రవీణ్, రాపోలు గణేష్, శేఖర్, మహేష్, విరమల్ల అరుణ్, ఖదీర్, శ్రీశైలం, జంపాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

చిట్యాల, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను, రాష్ట్రంలోని నిరుపేదలకు అందించిన పలు సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పాటి మాధవరెడ్డి, బోడ స్వామి, ఏర్పుల పరమేష్, గంగాపురం గణేష్, దేవనక పెద్దులు, పాల శివ, సాగర్ల గోవర్ధన్, జంపాల వెంకన్న, బొబ్బల రామ్‌రెడ్డి, కొల్లోజు శ్రీనివాస్, వెలుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు డెంగ్యూ ఫీవర్ ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

కేతేపల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

భారీ వర్షాల సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జె. హరీష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి చెర్వులు, కుంటలు పరిస్థితి, శానిటేషన్, నీటి నిల్వ ప్రాంతాలు క్లియర్ చేయడం ఆయిల్ బాల్స్ వేయడం, ట్యాంకులు శుభ్రం చేయడం, సీజనల్ వ్యాధులు డెంగ్యూ ఫీవర్ ప్రబలకుండా తగు చర్యలు తీసుకొనుట, మంచినీటి సరఫరా పునరుద్దరణ, విద్యుత్ సరఫరా పునరుద్దరణ పై తగు చర్యలు తీసుకోవాలని పూర్తినివేదిక సాయంత్రం వరకు ఇవ్వాలని ఆయన ఆదేశించారు.



## దళిత సంక్షేమ సంఘం అధ్యక్షునిగా రవీందర్

రామన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త



తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షునిగా మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన కక్కిరేణి రవీందర్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ సోమవారం ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన కృతజతలు తెలిపారు. సంఘం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల వేతనాలను పెంచాలి

రామన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త




ఆరోగ్యశ్రీ ఉద్యోగుల వేతనాలను జీ.వో 60ప్రకారం 22,700లకు పెంచాలని ఉద్యోగులు మంద చంద్రయ్య, జాల సత్యనారాయణ, సలబద్రి మహేంధర్‌లు డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ ప్రదాత దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి వారు సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బోజన విరామ సమయంలో వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి నేరుగా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారానే జీతాలు ఇవ్వాలన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు



రామన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం కాంగ్రేస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రహదారి బంగ్లా ఆవరణలో వైఎస్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి వారు చేసిన సేవలు మరువలేనివని, రైతు రాజ్యం తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, ఎం.డి జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, మహ్మద్ నాసర్, గురజాల అంజిరెడ్డి, కొత్తపల్లి అబ్రహం, బొడ్డు శంకరయ్య, రామిని రమేష్, మహ్మద్ అక్రం, జెల్లా వెంకటేశం, కోట సుధాకర్, మహబూబ్ అలీ, రిజ్వాన్, గొలుసుల ప్రసాద్ అలాగే కొమ్మాయిగూడెం గ్రామశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మోటె మారయ్య, వనం చంద్రశేఖర్, గురజాల అంజరెడ్డి, గోపగోని శ్రీను, బాలగోని గణేష్, వీరమళ్ళ రామలక్ష్మణ్ పాల్గొన్నారు.




## బీరప్ప బోనాలు.... భక్తిభావంతో గ్రామస్థులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో బీరప్ప కామరాతి బోనాల ఊరేగింపు జాతర కన్నుల పండువగా నిర్వహించారు.గ్రామంలోని కుర్మకులస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలలో హర్షోల్లాసాలతో పాల్గొనడంతో గ్రామమంతా సందడి నెలకొంది.మహిళలు పసుపు కుంకుమలతో, వేప మండలతో , దీపాలతో బోనాలను అలంకరించి తమ నెత్తిన ఎత్తుకుని పూనకాలు ఊగుతూ ఆలయానికి కదిలారు.పురుషులు డప్పు చప్పుళ్ళతో, పోతురాజులు తమ విన్యాసాలతో ముందు నడిచారు.పిల్లా పాపలు, పెద్దలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఆలయానికి చేరుకుని కొబ్బరికాయలు కొట్టి బోనం సమర్పించి నైవేద్యాలు ఆరగింపు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ తాజామాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణ మరియు గ్రామస్థులు కార్యక్రమంలో ఆనందోత్సాహాలతో పాల్గొని అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ప్రయాణీకుల భద్రతే కాదు వారి వస్తువుల భద్రత కూడా ..

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ఆర్టీసి బస్సులో ప్రయాణించే ప్రయాణీకుల భద్రతే కాదు వారి వస్తువులను కూడా భద్రంగా ఉంచుతామని నిరూపించారు నార్కట్‌పల్లి బస్‌స్టాండ్ సిబ్బంది.సోమవారం మరిపెడ మండలం ఉల్లపల్లి గ్రామానికి చెందిన నాగమణి నార్కట్‌పల్లి బస్టాండ్‌లో బస్సు కోసం నిరీక్షిస్తూ బస్సు రాగానే వెళ్ళిపోయే సమయంలో బస్టాండ్‌లోనే తన సెల్ ఫోన్‌ను మర్చి పోయింది.విషయాన్ని గమనించినా సిబ్బంది సదరు అమ్మాయి వివరాలను అడిగి తెలుసుకుని ఆ అమ్మాయిని బస్టాండుకు పిలిపించి తన సెల్ ఫోన్‌ను అప్పగించామని స్టేషన్ మేనేజర్ ఎం.వి.వారి తెలిపారు.తన సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించడం పట్ల నాగమణి సంతోషం వ్యక్తం చేస్తూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి అవసరాలకు ట్యాంకు నిర్మించిన దాతలు



నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త మండల కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిత్యం పూజాది కార్యక్రమాలతో పాటు ప్రతి అమావాస్య సందర్భంగా వమా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ఈ కార్యక్రమం పట్ల ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు భక్తులు.కాగా అన్నప్రసాద కార్యక్రమానికి తమ వంతు సహాయంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి యశోద దంపతులు తమ కుమారుడు దివంగత దాసోజు కృష్ణసాయి ప్రసాద్ 25వ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో త్రాగునీటి ట్యాంకును రూపాయలు పది వేలు వెచ్చించి నిర్మించారు.వారి దాతృత్వం పట్ల ఆలయ నిర్వాహకులు మరియు భక్తుల పక్షాన ఆలయ చైర్మన్ పెందోట సోమ కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

# అకాల వర్షంతో తీరని నష్టం

## - హుజూర్‌నగర్‌లో 350 ఎకరాలలో పంట నష్టం
## - 4 చెరువులకు గండి
## - 100 ఇండ్లకుపైగా నష్టం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలో శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షం వల్ల వరినాట్లు వేసిన రైతుల పొలాలన్నీ దెబ్బతిన్నాయి. ఈ వర్షాల వల్ల అనేక చోట్ల వాగులు, వంకలు పొంగి పొర్ల్లడంతోపాటు 4 చెరువులకు గండి పడింది. దీంతో అనేక చోట్ల వరద ఉదృతికి పంట పొలాలన్నీ నీటి పాలయ్యాయి. వరా ్షలు ఆలస్యంగా కురవడంతో హుజూర్‌నగర్ మండలంలో రైతులు 15 రోజుల నుండి నెలలోపు చాలా ప్రాంతాలలో





నాట్లు వేసి పంటపై ఎంతో ఆశతో సేద్యం చేస్తుండగా అకాల వర్షంవారికి తీరని నష్టం మిగిల్చింది. వ్యవసాయాధికారుల అంచనా ప్రకారం మండలంలో 350 ఎకరాలకు పైగా వరినాట్లు వేసిన పొలాలు నీట మునిగినట్లు తెలుస్తుంది. అలాగే వర్షాల వల్ల నిండు కుండలా ఉన్న చెరువులు వరద ఉధృతికి గండి పడటంతో మండలంలోని బూరుగడ్డ నల్లచెరువు, గోపాలపురంలోని మోదుగుకుంట,వేపలసింగారంలోని ఊర చెరువు, హుజూర్‌నగర్ పట్టణంలోని బట్టువానికుంట చెరువుల నీరు సమీపంలోని పంట పొలాల నష్టానికి కారణమైందని రైతులు వాపోతున్నారు. అలాగే వర్షాల వల్ల పట్టణంలోని 1వ వార్డు దద్దనాల చెరువు కాలనీలో 50 ఇండ్లకుపైగా వర ్షపు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రభుత్వ భూమిలో ఇండ్లు కట్టుకున్న కూలీలు, పేదలు, చిరు వ్యాపారులకు పెద్ద నష్టం జరిగిందని స్తానికులు పేర్కొంటున్నారు. అలాగే పట్టణంలోని సుందరయ్యనగర్, ముదిరాజ్ బజార్‌లోని ముత్యాలమ్మ గుడి ప్రాంతం, శివాలయం వీధి, గోవిందపురం, అంబేద్కర్ కాలనీలో వరద నీరు ఒక ్కసారిగా ప్రవాహంగా రావడంతో ఇండ్లలో 4 అడుగులమేర నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వారి గృహాలలో ఉన్న దుస్తులు, నిత్యావసర వస్తువులు, దాన్యం, బియ్యం, పశువుల దాణ, గడ్డి మొదలైనవి వర్షంవల్ల వరదలో కొట్టుకుపోయాయని కాలనీ వాసులు లబోదిబోమంటున్నారు. అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి పేదలను ప్రభుత్వం తరపున ఆదుకోవాలనిస్థానిక నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# వరద సంక్షోభం..

## - వరద ఉధృతికి కొట్టుకుపోయిన బైపాస్ రోడ్డు
## - కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇల్లు

చింతలపాలెం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిదిలోని దొండపాడు గ్రామంలో వరద ప్రవాహం సంక్షోభం సృష్టించింది. శనివారం ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షానికి దొండపాడు గ్రామం కొంతమేర జలమయంగా మారింది. ఈ గ్రామంలో నీరు పారే ఎర్రవాగు ఉంది. దీనికి ఎగువ ప్రాంతాలలో ఉన్నటువంటి వాగులు, వంకలు, చెరువుల నుండి ఎన్నడులేనంతగా నీరు ఈ వాగుకు వరద ప్రవాహంలా చేరుకుంది. దీంతో వాగుకు ఆనుకుని ఇరువైపులా ఉన్నటువంటి ఇండ్లు నీట మునిగాయి. ఒకరోజంతా ఇండ్లన్నీ వరద నీటిలో ఉండిపోయాయి. ఆ ఇండ్లలో నివసించే వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. ఈ వరద నీరు ఇండ్లలోకి చేరడం వల్ల ఇండ్లలో ఉన్నబియ్యం, మంచాలు, సామాగ్రి అంతా నీటిలోనే ఉండిపోయాయి. చింతకాయల గోపి అనే వ్యక్తి కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు.



ఇతని ఇల్లు నీటిలో నానడం వలన కూలిపోయే స్థితికి చేరుకుంది. వర్షం తగ్గుముఖం పట్టడంతో వరద తగ్గిందని పెను ప్రమాదం తప్పి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నట్లు తెలిపారు. ఆస్తినష్టం బాగా జరిగిందని, తినే తిండి గింజలు సైతం నీటిలో కొట్టుకు పోయాయన్నారు. ఇంతేగాకుండా వరద ఉధృతికి బ్రిడ్జి రోడ్డు కొట్టుకు పోయింది. బైపాస్ రోడ్డు కిలోమీటర్ మేర కొట్టుకు పోయింది. ఏది ఏమైనప్పటికీ గ్రామంలో వరద ప్రవాహం భీభత్సం సృష్టించింది. గ్రామానికి కొట్టకుపోయిన రోడ్డు కీలకం కావున జువారీ పరి శ్రమ సహాయంతో ద్విచక్ర వాహనాలు, పాదాచారులు, ఫ్యాక్టరీకి వెళ్లే ఉద్యోగుల కొరకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. నీట మునిగి నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ భగవానుడి పల్లకి సేవ, ఊరేగింపు

## -ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి దివ్య ఆశీస్సులతో ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూజలు నిర్వహించి పల్లకి ఊరేగింపు ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ భగవానుడిని పల్లకీలో మోస్తూ పట్టణంలోని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్, పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, నాయకులు పచ్చాల జగన్మోహన్,



తాడూరి నరసింహా, రోటరీ క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ ముందు డబుల్ బెడ్ రూమ్ బాధితుల ధర్నా

## -మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




అఖిలపక్షం, డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను అందజేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఆబోతుల కిరణ్ కుమార్, ఎనబోయిన ఆంజనేయులు, రత్నపురం బలరాం, మాయ కృష్ణ, ఏషాల అశోక్, బట్టు రామచంద్రయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య సందర్భంగా కౌన్సిలర్ చెన్న స్వాతి, మహేష్ ఆధ్వర్యంలో పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాస్, కొల గంగాధర్, లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ మాదిగ ఆది జాంబవంతుల కుల పెద్దగా రాంగళ్ల శ్రీనివాస్ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక

రాజాపేట ప్రభాతవార్త:

నూతనంగా కుల పెద్దమనిషిని ఏకగ్రీవంగా రంగళ్ళ శ్రీనివాస్‌ని రెండవ సారి ఎన్నుకున్నట్లు ఎస్సి మాదిగ ఆదికుల జాంబవంతుల కులస్తులు సోమవారం తెలిపారు. ఎస్సీ మాదిగ కుల పెద్దమనిషిగా రామ్ గొల్ల శ్రీనివాస్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, కుల పెద్ద మనుషుల సమక్షంలో ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్ గొల్ల రాజనర్సు, కొలకాడు పెద్దోళ్ల ప్రభాకర్, కోయ రాజనర్సు, కోయ ఉపేందర్, కోయ మధు, యూత్ అధ్యక్షులు కోయ జాన్, బోయ బాలరాజు, రాంగోళ్ల మల్లేశం, సగ్గ యాదగిరి, కోయ కనుక, ఎర్రబాబు, కృష్ణ, ఆంజనేయులు తదితరులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎస్సీ మాదిగ ఆది జాంబవంతుల కుల పెద్ద మనిషి రామ్ గొల్ల శ్రీనివాస్‌ను ఎన్నుకోవడం తమకు సంతోషంగా ఉందన్నారు.



## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించాలి

మఠంపల్లి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

మండలవ్యాప్తంగా మూడు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాలలో పంటలు నీట మునిగి మేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.20 వేల నష్ట పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలకేంద్రంలో వరదలకు నీట మునిగి మేట వేసిన పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల లో బక్కమంతులగూడెం, చౌటపల్లి, మఠంపల్లి చెరువు కట్టలు తెగి వందలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయని, వేములూరు ప్రాజెక్ట్ పొంగి యాత వాకిళ్ల, వర్దాపురం, మంచ్యాతండా, చెన్నాయిపాలెం, పెదవీడు తదితర గ్రామాల పరిధిలో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం వెయ్యి ఎకరాలలో పంట నష్టం జరిగిందని, ఇంకా అనేక వందల ఎకరాలలో పంటలు నీట మునిగాయని, ఎకరాకు రూ.30 వేలు పెట్టు బడి పెట్టి పంట సాగు చేశారని, అట్టి పొలాలలో వరదలకు పెద్ద పెద్ద బండరాళ్లు, గులకరాళ్లతో మేట వేసి సాగుకు పనికి రాకుండా పోయాయని, భూములను మళ్ళీ సాగు చేయాలంటే ఎకరాకు



రూ.లక్ష వరకు ఖర్చవుతుందని వారన్నారు. వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి అట్టి రైతులను ఆదుకోవాలన్నారు. తెగిన చెరువు కట్టలను, రహదారులను వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయాలని వారు కోరారు. వారి వెంట జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్, రైతు సంఘం నాయకులు శాగంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పాడిశెట్టి రాము తదితరులున్నారు.

## రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ,సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి, పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.సోమవారం పట్టణం లోని బంగారుగడ్డలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం కావాలని, అలాంటి గొప్ప నాయకుని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకితీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, నాయకులు చిలుకూరి బాలు, అజారుద్దీన్, కోదాటి అనిల్, పందిరి కృష్ణ, బంటు లక్ష్మీనారాయణ, చల్లా వెంకన్నయాదవ్, నాగిరెడ్డి, చక్రీనాయక్, అబ్దుల్లా, సలీం, ఖలీల్ పాల్గొన్నారు.

## రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలి

### -వరద బాధితులను ఆదుకోవాలి, అంటువ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
### -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య

మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



వానకాలం పంట సీజన్ పూర్తి కావస్తుందని, ఇప్పటి వరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే రైతు భరోసా కింద సహాయమందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్‌గార్డెన్‌లో సిపిఎం జిల్లాస్థాయి ఫీనరీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో వరదల కారణంగా అనేక గ్రామాల వేలాది మంది ప్రజలు అల్లాడిపోతున్నారని తెలంగాణ రాష్ట్రంలో వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18మంది చనిపోయారని, ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరద ప్రాంతాల్లో తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని, బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, వరదల కారణంగా అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, వాటిని



నివారించేందుకుప్రభుత్వం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వరద బాధితులు కోలుకునేంత వరకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిమాట్లాడుతూ సాగర్ ఎడమకాలువ ఆయకట్టు బలహీనంగా ఉందని గతంలోనే ప్రభుత్వానికి అధికారులు పలుమార్లు గుర్తు చేశారని, అయినప్పటికీమరమ్మతులు చేయకపోవడంతో ప్రస్తుత వరద కారణంగా కాలువ కట్టలకు గండ్లు పడుతున్నాయన్నారు. ఇప్పటికే నడిగూడెం వద్ద గండి పడి వేలాదిఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, తక్షణమే మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో నీటి అందించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిమాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, ఎస్ఎల్‌బిసి పనులను పూర్తి చేసి కాలువకట్టలో పేరకపోయిన కంపచెట్లను తొలగించాలన్నారు. ఈనెల 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుమ్మల వీరారెడ్డి, డబ్బీకార్ మల్లేష్, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులుపాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు- కోదాడ ప్రధాన రహదారిపై కూలిపోయిన బ్రిడ్జి

### - నిలిచిపోయిన వాహనముల రాకపోకలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన మేళ్లచెరువుకు సమీపాన గల కందిబండ గ్రామం వద్ద మేళ్లచెరువు- కోదాడ ప్రధాన రహదారిపై గల బ్రిడ్జి భారీ నీటి ప్రవాహం వల్ల సోమవారం కుప్పలా కూలిపోయింది. 2వ బ్రిడ్జి కూడా కుంగిపోయే దశకు చేరుకుంది. మేళ్లచెరువు నుండి కోదాడకు వెళ్ళే వందలాది లారీలు, బస్సులు, వాహనాల రాకపోకలన్నీ నిలిచిపోయాయి. ఆకాశానికి చిల్లి పడిందా అన్నట్లుగా కుండపోతగా కురిసిన భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు, చెరువులు ప్రవాహంతో ఉధృతంగా ఉప్పొంగుతున్నాయి. ఊర్లను, రోడ్లను ముంచేస్తూ అంతా అతలాకుతలంగా మారింది. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లు మొత్తం నీట మునిగాయి. జన జీవనం అంతా అస్తవ్యస్థంగా మారింది. వేలాది ఎకరాలలో వరి, పత్తి పైర్లు



వరద ప్రవాహంతో నీటిలో కొట్టుకుపోయాయి. జల ప్రళయంతో అపార నష్టం వాటిల్లింది. అనేకచోట్ల విద్యుత్ స్తంబాలు విరిగి పోయాయి. భారీ వరదలతో, కూలిపోయిన బ్రిడ్జిలతో రవాణ వ్యవస్థ అంతా స్థంభించి పోయింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ, ఎంపివో తిరునగరు గోపి, ఎస్ఐ పరమేష్, గ్రామపంచాయితీల కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్,పవన్‌కుమార్, మోహిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రాజశేఖర్‌రెడ్డి, నాగలక్ష్మి, దీప్తితోపాటు పలుశాఖల అధికారులు, సిబ్బంది, బాధిత కుటుంబాలకు సేవలందిస్తున్నారు.



## నేడు అయ్యప్పస్వామి దేవాలయంలో 16 రోజుల పండుగ

నేరేడుచర్ల సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో ఈనెల 3న వ అత్యంత సాంప్రదాయసిద్దంగా భక్తి శ్రద్దలతో 16 రోజుల పండుగను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సోమవారం తెలిపారు. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ఆగష్టు 19న ఆలయంలో శ్రీగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, మాలి కాపురోత్తమ సహిత అయ్యప్ప స్వామి నవ విగ్రహాలను ప్రతిష్టించారు. విగ్రహాలను ప్రతిష్టించి ఈనెల 3న 16 రోజుల పండుగ అయినందున 16 రోజుల పండుగను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8.30గం.లకు ప్రత్యేక అభిషేకాలు, మధ్యాహ్నం 12 గం.లకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీఅయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి కోరారు.

# భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేయాలి

### -జడ్‌పి సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు ధ్వంసమైన ఇళ్లను, భవనాలను గుర్తించాలనిజిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలో వర్షతీవ్రతను పరిశీలించిన అనంతరం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లతో పాటు కల్వర్టులను మరమ్మతు పనులు చేపట్టి, అంటువ్యాధులు ప్రభలకుండా దోమల ఉధృతినివారణకు ఫాగింగ్ పనులు చేస్తూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. అదే విధంగా కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ వైర్లుపునరుద్ధరించాలని, ప్రజలకు నల్లాల ద్వారా తాగునీరు అందించాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని, వ్యవసాయపంటలు, పండ్ల తోటల నష్టాలను గుర్తించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయ సహకారాలుచేయాలని కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి ఓటర్ జాబితాను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాక పెనర యాదగిరిముదిరాజ్,పాక రాజశేఖర్‌యాదవ్, కోడిరెక్క శైలజ, టంటూరి శ్రీనివాస్,జగదీష్, భవాని, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 56 కిలోల కేక్‌తో పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలను సోమవారం నేరేడుచర్లలో హుజూర్‌నగర్ నియోజకవర్గ జనసేనఇంఛార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద 56 కేజీల కేక్ కట్ చేశారు. నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల మాల ధరించిన వారికి, జన సైనికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కొమ్మ్రాజు శ్రీను, సాయిచరణ్, కీసర నరేష్, చారి, నాగ, మధు, యశ్వంత్, చందు, రాకేష్, అంజి, ఫహీం, వెంకన్న, కాలం సైదులు, రాంతుల్లా తది తరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, పారాయణములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాకశివ విష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సంక్షేమం పట్టించుకోని పాలకవర్గం

*రాజాపేట ప్రభాతవార్త:*



మదర్ డైరీ పరిధిలోని పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఎం మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాజాపేట మండల సీపీఐ కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ.. మదర్ డైరీ పెండింగ్ పాల బిల్లులకు త్వరగా చెల్లించాలని మదర్ డైరీ పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. సుమారు మూడు బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బేగంపేట వెటర్నరీ హాస్పిటల్‌లో డాక్టర్ లేనందున రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒక డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీ కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచాలి

### -బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*



బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గంగాధర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో కుక్కలకు, నక్కలకు, పశువక్షాదులకు లెక్కలు ఉన్నాయి, కానీ ఈ దేశ జనాభాలో 50 శాతంపైగా ఉన్న బీసీలకు లెక్కలు లేకపోవడం వలన సమస్త రంగాల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల హామీ మేరకు బీసీల సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచుటకై స్పష్టమైన కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా నేతలు సాయిని నరేందర్, బొజ్జ సాంబేష్, అశోక్ చారి, ఆర్కే సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

*గుండాల ప్రభాతవార్త:*

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా గుండాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏలూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్య మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి చేపర్న అనేక సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌజ్ కమిటీ సభ్యులు ఎండి.శర్ఫుద్దీన్, మాజీ సర్పంచ్ దార సైదులు, సీనియర్ నాయకులు మాజీ ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్త, పొడిశెట్టి వెంకన్న, చిందం ప్రకాష్, మండల్ మైనార్టీ అధ్యక్షులు సీరాజ్ ఉద్దీన్, దేవనబోయిన అయిలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ఎపిఓ కళావతి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ ఎపిఓ కళావతి అన్నారు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో సోమవారం రోడ్డుకు ప్రక్కన పంచాయతీ కార్యదర్శి జగదీష్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ఉట్ల శ్రీలతతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్నిసామాజిక బాధ్యతగా చేపట్టి కాలుష్య రహిత స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది దైద నాగయ్య, దైద వెంకటయ్య, ముద్దం మట్టయ్య, నీరుడు రామయ్య, ఉపాధి హామీ మెట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మునిగిన కాలనీ దారి పరిశీలించిన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు వివేకానంద కాలనీకి వెళ్లే ప్రధానరహదారి వర్షం నీటితో నిండిపోయింది. వరద ఉధృతికిజలమయం కాగా రాకపోకలు నిలిచిపోవడంతో విషయం తెలిసిన ఎమ్మెల్యే హుటాహుటిన చేరుకున్నారు. తహశీల్దార్ హరిబాబు,మున్సిపల్ అధికారులతో కలిసి కాల్వను పరిశీలించి నిబంధనల మేరకు కాల్వ విస్తరించి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంట ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, ఎఎస్ఐ శ్రీనివాస్‌లున్నారు.

## భారీ వర్షానికి రెండు గ్రామాల్లో కూలిన 6 ఇండ్లు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో రెండు రోజులుగా కురిసిన వర్షానికి 6 ఇండ్లు కూలిపోయాయి. గంధమల్ల గ్రామానికి చెందిన దేశపైన బాలమ్మ, కొత్తపల్లి ఎల్లమ్మ, జూపల్లి సత్తెమ్మ, వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అక్కారపు లచ్చయ్య, బేతాళ పోచయ్య, భైరపాక పోచమ్మ ఇండ్లు కూలిపోయాయి. ప్రభుత్వం కూలిపోయిన ఇండ్ల బాధితులను ఆదుకోవాలని పలువురు కోరారు.

# నాగేశ్వర్‌రావు మృతి పార్టీకి తీరని లోటు

## ..ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ కొమ్ము నాగేశ్వర్‌రావు సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మృతుని భౌతికకాయానికి పూలమాల3 వేసి శ్రద్ధాంజలి ఘటించి ,కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వర్‌రావు బికుమళ్ల గ్రామానికి ,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు.అనంతరం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి తెగిన చెరువు కట్టను,నీటితో నిండిన జల్లా పరిషత్ పాఠశాలను,నీట మునిగిన ఇండ్లను పర్యవేక్షించారు. అనంతరం అలుగునూరు గ్రామంలో భారీ వర్షం కారణంగా రోడ్డుకు ఇరువైపులా కోతకు గురి అయిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గుండ్ల సింగారంవద్ద గల పాలేరు వాగుపై గల బ్రిడ్జి పాక్షికంగా దెబ్బతినడంతో బ్రిడ్జిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో



మాట్లాడి భారీ వర్షాల నేపథ్యంలో కలిగిన అవాంతరాలంటినీ తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,జిల్లా నాయకులు మెంచ చక్రయ్య, భూరెడ్డి సంజీవరెడ్డి,కట్ట మల్లారెడ్డి,వన్నాల మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, సాబాదివాసు,బద్దం వెంకటరెడినడ,రామసాయం అనూప్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

త్రిపురారం,2సెప్టెంబర్,ప్రభాతవార్త:



సినీ నటుడు,జనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు జనసేనకులు ,పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘాల నాయకులు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగిరి వెంకన్న, బైరం శ్రీనివాస్, సాయి,కన్నా,కృష్ణ,అంజిబాబు,నాగు, మద్దెల శీను,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన డీఏవో

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సోమవారం యాదగిరిగుట్ట మండల పరిధిలోని దాతరుపల్లి గ్రామంలో పంటలు పరిశీలించారు. అలాగే రైతులకు అధిక వానలు కురుస్తున్న కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అలాగే మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్ లేక రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏఓ సుధారాణి, ఏఈఓ విరన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో హయత్ నగర్‌లో ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుండాల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి.ఖలీల్‌ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## వర్షం తాకిడికి కూలిన ఇంటిని పరిశీలించిన అధికారులు

పెన్‌పహాడ్,2సెప్టెంబర్,ప్రభాతవార్త:



గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షానికి మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు ఇంటి గోడలు కూలిపోయాయి.ఈ సంఘటన శనివారం రాత్రి ఇంట్లో తన భార్య ,అక్క పిల్లలతో నిద్రిస్తున్న సమయంలో జరుగగా, అప్రమత్తం కావడంతో పెనుప్రమాదం తప్పింది.ప్రచార సాధనలో వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఇన్చార్జ్ తహసీల్దార్ ధరావత్ లాలు నాయక్ సోమవారం గ్రామానికి చేరుకుని కూలిన ఇంటిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడుతూ జరిగిన సంఘటనపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని ,కుటుంబానికి న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామని తెలిపారు..ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు ఉన్నారు.

## వర్త కథనానికి స్పందించిన అధికారులు

### ...లింగాల గ్రామంలో డ్రైనేజిని పరిశీలించిన ఎంపిడివో

### ..డ్రైనేజిని శుభ్రపరచాలని ఆదేశాలు జారీ

పెన్‌పహాడ్,2సెప్టెంబర్,ప్రభాతవార్త:

వార్త దినపత్రికలో ఆదివారం ప్రచురింపబడిన " చినుకు పడితే చిత్తడే వాగులను తలపిస్తున్న ప్రధాన వీధులు " ,అదేవిధంగా లింగాల గ్రామంలో పాఠశాలనుండ ఫెర్టిలైజర్ షాపు వరకు పది లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజి నీరు నిలిచిపోయి 6వ వార్డులో 50 గృహాలు వర్షపు నీటిలో మునిగే పరిస్థితి దాపురించిందని అధికారులు పట్టించుకోవడం లేదనే కథనానికి స్పందించిన ఎంపిడివో జంజనాల వెంకటేశ్వర్‌రావు మండల పరిధిలోని లింగాల గ్రామంలో డ్రైనేజిని స్వయంగా పరిశీలించి స్థానిక అధికారులకు డ్రైనేజిని శుభ్రపరిచి నీరు నిలువ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపివో సంజీవయ్య,పంచాయతీ కార్యదర్శి చెరుకుపల్లి జానయ్య,స్థానిక నాయకులు తాళ్లపల్లా మధు, మామిడి నవీన్,నల్లవు రామకృష్ణ, సలిగంటి రమేష్, నల్లపు హరిబాబు,గుండు సతీష్,మల్లయ్య,మట్టయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.


చినుకుపడితే చిత్తడే...
..వాగులను తలపిస్తున్న ప్రధాన వీధులు

# సూర్యాపేట వార్త

## భారీ వర్షాల కారణంగా పశువులు కోళ్లు మృతి

నూతనకల్,2సెప్టెంబర్,ప్రభాతవార్త:



గత మూడు రోజులనుండి కురుస్తున్న భారీ వర్షాలకు పశువులు ,కోళ్ల మృతి చెందాయి.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మర్రినపెల్లి గ్రామానికి చెందిన ఉప్పుల ఉప్పలయ్యకు చెందిన 3 ఆవులు,ఏర్పుల ఉప్పలయ్యకు చెందిన 2 ఆవులు,బోల్ల లింగయ్యకు చెందిన ఒక గేదె మృతి చెందినట్లు తెలిపారు. ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన అనంతుల లింగన్న తన వ్యవసాయ క్షేత్రంలో కోళ్ల ఫాంలో సుమారు 30 కోళ్లు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## మండలంలో పలు గ్రామాలను పర్యవేక్షించిన అధికారులు

నూతనకల్,2సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత మూడు రోజులనుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ,ఈదురు గాలులకు దెబ్బతిన్న ప్రదేశాలను,చెరువుకట్టలను ,వంతెనలను,ఇండ్లను మండల ప్రత్యేక అధికారి బాలు, మండల అభివృద్ధి అధికారి సునీతలు సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు,అసౌకర్యాలు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ,ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది ,తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని సోమ వారం ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ డిగ్రీ పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ దేవరపల్లి నాగిరెడ్డి, కేజీ టు పీజీ జేఏసీ కన్వీనర్ తిప్పారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రస్తుతం భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. వారి వెంట యాదగిరిగుట్ట ఎస్ఎల్ఎన్ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ ఉన్నారు.

# ఘనంగా ఎల్ఐసీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -ఎల్ఐసీ చేస్తున్నటువంటి సేవలు గుర్తించాలి

### -స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో భారతీయ జీవిత బీమా 68వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. దేశంలో ఎల్ఐసీ చేస్తున్నటువంటి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, జీవితంలో భాగంగా ఇన్సూరెన్స్ అవసరమని గుర్తు చేస్తూ, ఎల్ఐసీ అన్ని రకాల సేవలు నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ బలరాం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని గుర్తించిన ప్రజలు ప్రస్తుతం వాళ్ళంతట వాళ్లే అవగాహన కల్పించుకొని పాలసీలు తీసుకుంటున్నారని, ఆర్థికంగా కుటుంబాలకు వెన్నుదన్నుగా సేవలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్



నాగేశ్వరరావు, ఏవో బాను, బోడ కృష్ణయ్య, కొప్పుల వెంకటేశం, వినోద్, భగవంతు, అన్నం వీరారెడ్డి, బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, డివిజన్ నాయకులు అబ్బగాని వెంకట్, ఎదునూరి మల్లేష్, పెంట చంద్రమౌళి, నమిలే రామచందర్, రాంపల్లి వెంకటయ్య, మసిరెడ్డి లింగారెడ్డి, అన్నం చంద్రకళా రెడ్డి, శోక మహేష్ వెంకట్, మాధురి, లావణ్య పాల్గొన్నారు.

# విద్యుత్ సౌదా ముట్టడిని విజయవంతం చేయాలి

### -సర్కిల్ ఆఫీస్ ఆవరణలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

విద్యుత్ బీసీ, ఓసి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న తలపెట్టిన విద్యుత్ సౌదా ముట్టడి, మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం సర్కిల్ ఆఫీస్ ఆవరణలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ అకౌంట్ ఆఫీసర్ బాలచంద్రుడు మాట్లాడుతూ.. ఓసీ, బీసీలకు విద్యుత్ సంస్థలో కల్పించిన పదోన్నతులను హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తరువు ప్రకారం జూన్ 2, 2014 నుండి నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



యాదాద్రి జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళీ, ఓసీ నాయకులు భూపాల్ రెడ్డి, విజయ రెడ్డి, శ్రీదేవి, బీసీ నాయకులు రవికుమార్, వెంకటేష్, సిద్ధి లింగం, బి.నరసింహ, సబ్ ఇంజనీర్లు మానస, ఉమా, సర్కిల్ ఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన రాజాపేట ఆర్యవైశ్య మహిళలు

### సామూహికంగా మొక్కులు చెల్లించుకుని పూజలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం ఆర్యవైశ్యులు సామూహిక బోనాలను పోచమ్మతల్లికి సమర్పించారు. ఉదయాన్నే తలంటు స్నానాలతో నూతన బట్టలు ధరించి, సాంప్రదాయ దుస్తులతో డప్పు చప్పుళ్ళతో సాంప్రదాయబద్దంగా ఈ కార్యక్రమం జరిగింది. గడికోటలోని పోచమ్మకు బోనము కుండలో తెచ్చిన నైవేద్యాన్ని సమర్పించారు. బోనంను పూలతో పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా అమ్మవారికి చీర, జాకెట్, గాజులు సమర్పించారు. బోనంతో తెచ్చిన నైవేద్యం దీపంతో అమ్మవారికి పూజలు చేశారు. మంగళహారతులతో పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ప్రజలను, ప్రాంతాన్ని, కుటుంబ సభ్యులను, బంధువులను అందరినీ చల్లగా చూడాలని ఆరోగ్యంగా ఉంచాలని వేడుకున్నారు. మొదటగా బొడ్రాయి వద్ద నంగునూరి రాజు, పుల్లూరు ఉపేందర్, గడి మైసమ్మ వద్ద పెద్ది సంతోష్,



పుల్లూరు చరణ్‌లు నారికేళ సమర్పణ చేసి పూజలు చేశారు. నల్ల పోచమ్మ దగ్గర ఇమ్మడి నర్సింలు, మార్త సంతోష్, నంగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాస్‌లు పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు. వివిధ ప్రాంతాలలో ఉద్యోగ, వ్యాపార, ఇతర కారణాల దృశ్య నివసిస్తున్న స్థానికులు, బంధువులు, మిత్రులు ఈ పండుగలో పాల్గొన్నారు. ఆర్యవైశ్యుల బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి రుద్రాభిషేకం

రాజాపేట (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం రాత్రి పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర ఆశాడ బ! త్రయోదశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరంలో సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, ఫలరసాభిషేకములు, విశేష అభిషేకములు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. భక్త మహా శయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత మంచాల భద్రయ్య కవిత దంపతులు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దమోదర్, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, చామకూర భద్రయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ పుల్లూరు



అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, ఎస్సీ్స (గ్రూప్స్) బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఎండి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆలయ ఆవరణలో షమీ మొక్కను నాటారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దచిన్నాబత్తిని బాలరాజు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



యూనివర్సల్ తొగట సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలలో భాగంగా పట్టణ పరిధిలోని రాయగిరి ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన ఎన్నికల్లో డాక్టర్ చిన్న బత్తిని బాలరాజు తన సమీప అభ్యర్థి పసల శౌరిపై 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల కమిటీ సభ్యులు అధికారికంగా గెలుపు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. రాబోయే మూడు సంవత్సరాలు తొగడ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తన సభ్యులతో కలిసి నెరవేరుస్తానని తెలిపారు.

# అంబేద్కర్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30వరకు పొడిగింపు

### -లెర్నింగ్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహ డిగ్రీ కళాశాల లెర్నింగ్ సపోర్ట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఏ, బీకాం, బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ చదివిన విద్యార్థులు, పాద తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన, ఇంటర్ సర్టిఫికెట్, సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యార్హత కలిగిన వారు కూడా అర్హులేనని, రెండు సంవత్సరాలు ఐటీఐ చేసిన వారు సైతం అర్హులేనని తెలిపారు. విద్యార్హతలు, ఫీజుల వివరాలు వెబ్సైట్‌లో పొందుపర్చామని, డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 30లోపు ట్యూషన్ ఫీజును ఆన్లైన్‌లో చెల్లించాలని తెలియజేశారు.

# సాంప్రదాయంగా బోనాలు సమర్పించిన గంగపుత్ర కులస్తులు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలోని గంగపుత్ర కులస్తులు ఆదివారం రాత్రి సాంప్రదాయ బద్ధంగా బోనాలను గ్రామ దేవతలకు సమర్పించారు. చేపల వలను అందంగా అలంకరించి ముందుగా ప్రదర్శిస్తూ మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా వస్తుండగా డప్పు చప్పులు బాణా సంచాలు కాలుస్తూ నృత్యాలు చేస్తూ బోనాల పండుగ జరుపుకున్నారు.



# వరద బాధితులకు సహాయం అందేలా చూస్తాం

## - మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అకాల వర్షంతో నష్టపోయిన వరద బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా అధికారులతో నివేదిక పంపి సహాయం అందిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డిలు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 1, 5, 6, 7 వార్డులలో వరద ప్రభావిత నష్టపోయిన బాధితుల ఇండ్లు, ప్రాంతాలను మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, తహసిల్దార్ నాగేందర్, మున్సిపల్ కమీషనర్ యాకూబ్ పాషాలతో కలిసి సోమవారం పరిశీలించారు. అనుకోకుండా వచ్చిన తుఫాన్ వల్ల అనేక వీధుల్లో, గృహాలలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఎంతో ఇబ్బందిపడిన విషయం తమ పరిశీలనలో తేలిందన్నారు. అనేక చోట్ల వర్షం వల్ల ఇంటిలో నిత్యావసర వస్తువులు, దుస్తులు, వంట పాత్రలు నీటి ధాటికి కొట్టుకు పోయాయని ఇది చాలా తీరని నష్టమని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వరద ప్రాంతాలను పరిశీలించాలని ఆదేశించారని, త్వరలో మంత్రి ఈ ప్రాంతాలను పరిశీలిస్తారని ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, కొమ్ము శ్రీను, వీర్లపాటి గాయత్రి భాస్కర్, వేముల నాగలక్ష్మి నాగరాజు, ఎడ్ల విజయ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకుడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ పథకాలను అమలు చేసి పేద ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవానికి ఉపయోగపడేలా ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, వృద్ధాప్య పింఛన్, ఫీజు రియంబర్స్‌మెంట్‌తోపాటు 104, 108 వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల శంభయ్య, సైదామేస్త్రీ, మన్సూర్ అలీ, వల్లపుదాసు కృష్ణ, లచ్చుమళ్ల నాగేశ్వరరావు, ముక్కంటి, చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, కుక్కడపు మహేష్, ముశం సత్యనారాయణ, చింతకాయల రాము, గోవిందు, పి.రామ్మూర్తి, ఠాగూర్, కస్తాల రాము, ఎరగాని గురవయ్య, మోదాల సైదులు, ఆవుల హరికృష్ణ, మేళ్లచెరువు సురేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

## - బాధితులను ఓదార్చి ప్రభుత్వ సహాయం అందించేలా చూస్తామని హామీ



హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారంశని, ఆదివారాల్లో కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను, నివాస గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సుందరయ్యనగర్, ముత్యాలమ్మ గుడి బజార్, శివాలయంవీధి, మఠంపల్లి బైపాస్ రోడ్డు, అంబేద్కర్ కాలనీ, శ్రీనగర్‌కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి వర్షం వల్ల దెబ్బతిన్న పేదలు, చిరు వ్యాపారులను కలిసి ఓదార్చి ప్రభుత్వ సహాయం అందేందుకు గౌరవ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్‌సైదా, గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ, నాయకులు ముశం సత్యనారాయణ, పుప్పాల వెంకటేశ్వర్లు, మోదాల సైదులు, నందిగామ శ్రీను, మేకల సైదులు, వెంకన్నలు పాల్గొనగా కార్యక్రమంలో భాగంగా వరద బాధితులు రాయల అనిల్‌కుమార్, షేక్ పచ్చీస్, కాలంగి నర్సయ్య, సామ్రాజ్యం , గోనెల వెంకటమ్మ, దాసరి సుభద్ర, శీలం వెంకటమ్మ, అంజమ్మ, కొత్తపల్లి సీతమ్మ, పంగ పద్మ, జనిగె నాగమణి, వెంకన్న, షేక్ ఖాజామియా వర్షం వల్ల తమకు జరిగిన నష్టాన్నికాంగ్రెస్ నాయకులకు తెలిపి ఆదుకోవాలని కోరారు.

## హుజూర్ నగర్ వార్త

# ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



జనసేన అధినేత, సినీ నటుడు, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో జనసేన పార్టీ నాయకులుసోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, షేక్ హసన్‌మియా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకురాలు సాముల స్వాతిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఇందిరా సెంటర్‌లో జనసేన పార్టీ కార్యకర్తలసమక్షంలో కేక్ కట్ చేసి టపాసులు కాల్చి జన్మదినోత్సవ ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రతి సంవత్సరం జనసేన అధినేత పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల చిన్నారులకు అన్నదానంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గునగంటి నాగరాజు, బండారు మహేష్, ములకలపల్లి గోపి, తోట అశోక్, కొత్తపల్లి శ్రీను, ఆత్కూరి సుధాకర్, సాదనాల నాగరాజు, ఆదిత్య, రాజేష్, జయంత్, రాజు, నర్సింహారావు, కొండలు, భిక్షం , వెంకటేష్, రాము, నాగేంద్రకుమార్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగలించిన లారీని నేరేడుచర్లలో వదిలిన దొంగలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ తడకమళ్ల రోడ్డులో దొంగలించిన లారీని నేరేడుచర్లలోని ఎన్‌టిఆర్ కాలనీ సమీపంలో మిర్యాలగూడ- కోదాడ జాతీయ రహదారి పక్కన దొంగలు వదిలి వేశారు. రాత్రిపూట టైర్లు, రిమ్ములు దొంగలించారు. అనంతరం లారీని వదిలివేయడంతో జాకీలు లేక కిందపడి పోయింది. రిమ్ములు, టైర్లు విప్పుకొని వెళ్లిపోయారు. సుమారు రూ.4 లక్షల వరకు నష్టం వస్తుందని బాధితులు తెలిపారు. లారీ మిర్యాలగూడ రోడ్డులోని తడకమళ్ల రోడ్డులో పార్కింగ్ చేసి ఉండగా దొంగలించినట్లు మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసనాయక్ తెలిపారు. లారీని నేరేడుచర్లలో గుర్తించి యజమానికి సమాచారం అందించడంతో పోలీసులతో కలిసివచ్చే సరికి లారీకి వేరు రిమ్ములు, టైర్లు తీసుకు వచ్చి లారీని తీసుకు వెళ్లారు. ఈ విషయం నేరేడుచర్లలో చర్చనీయాంశంగా మారింది. లారీ వద్ద పెద్ద పెద్ద జాకీలు పెట్టి లారీని పైకి లేపి టైర్లు దొంగలించారు. వీటిని తీసుకు వెళ్లేందుకు మరో వాహనంలో దొంగలు వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం జాకీలు దింపి లారీని కిందపడేసి జాకీలు కూడా తీసుకు వెళ్లారు. లారీ దొరికినందుకు సంతోషంగా ఉన్నా లారీని తీసుకు వెళ్లేందుకు రిమ్ములు, టైర్లు కొనాల్సి వస్తుందని బాధితులు వాపోతున్నారు.



## ఈనెల 4న రక్తదాన శిబిరం ప్రారంభం

మోత్కూర్ ప్రభాతవార్త:

సోమవారం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి రక్తదాన శిబిరం ప్రచార పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4న మోత్కూర్‌లోని జొన్నాలు లింగయ్య పెట్రోల్ బంక్ వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ టీఎస్ యుటీఎఫ్ సంయుక్త నిర్వహణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటి యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆపద కాలంలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని కోరారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు టీ.ఉప్పలయ్య, దర్శనం వెంకన్న, జే.సుబ్రహ్మణ్య శర్మ, అన్నారం సత్తయ్య, టీ.మనోహరా చారి, రెడ్ క్రాస్ మండల అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, కార్యదర్శి మెట్టు మంగేష్, కోశాధికారి బుస్స రవి, జిల్లా డైరెక్టర్లు పి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.






## పంట నష్టాన్ని అంచనా వేసిన అధికారులు

తిరుమలగిరి 02 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయగా వరి 70 ఎకరాలు, పత్తి 200 ఎకరాలు నష్టం జరిగిందని ఏవో నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చేనేత కార్మికులకు బకాయిల విడుదల చేసినందుకు ధన్యవాదాలు

### -పాసికంటి లక్ష్మీ నరసయ్య

మోత్కూర్ ప్రభాతవార్త:



చేనేత, పవర్లూమ్ కార్మికుల త్రిఫ్టు ఫండ్ బకాయిలు విడుదల చేసినందకు, చేనేత భీమా కొనసాగిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలంగాణ చేనేత కార్మిక సంఘం తరపున సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు, ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన నేతకు ఘన నివాళి

మోత్కూర్ ప్రభాతవార్త:



దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం మోత్కూర్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ గుజ్జం కవిత లక్ష్మీ నర్సింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. పేద, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన మహోన్నత వ్యక్తి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, రూ. 2కిలోల బియ్యం, ఇంఇరమ్మ గృహాలు వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్ అందించిన ఘనత వైఎస్సార్‌దని పేర్కొన్నారు. నేటికి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్, టౌన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్డీవో

అడ్డగూడూరు, ప్రభాతవార్త:



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జాతీయ రహదారిలోని చొల్లరామారం వద్ద ఈదుల వాగు వరద ఉధృతి ప్రాంతాన్ని భువనగిరి ఆర్డీవో పీ.అమరేందర్ సోమవారం పరిశీలించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. చెరువులు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి కృష్ణ, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంఆర్ఐ రాజేష్, ఏఆర్ఐ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## తుర్కపల్లిలో హెల్త్ క్యాంపు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో పీహెచ్సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. వర్షాల ప్రభావము సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా ప్రబలుతున్న నేపథ్యంలో డాక్టర్ రుచిరా రెడ్డి, డాక్టర్ స్వప్న రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జరాలున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయించాలని, దోమల నివారణే ప్రధమ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి దయామని, పంచాయతీ కార్యదర్శి శైలజ, హెచ్ఏ జానీపాషా, సుహాసిని, ఆశా వర్కర్లు వరలక్ష్మి, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి పవన్ కళ్యాణ్ అభిమానుల దాతృత్వం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు సోమవారం రాయ గిరి సమీపంలోని సహృదయ అనాధ ఆశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనాధాశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



## గ్రామాలలో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలి

### -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూర్ ప్రభాతవార్త:




మోత్కూర్ సీపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం పత్రిక ప్రతినిధులతో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వైద్య సిబ్బందిని, మందులను ప్రజలకు అందుబాటులో ఉంచి, వైద్య సిబ్బందిని, మందులను ప్రజలకు అందుబాటులో ఉంచి, సీజన్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో, హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమిటి యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### -సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:

మహిళా స్వయం సహాయక సంఘాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం నూనెగూడెం గ్రామంలోని అరుణోదయ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో గుండాల ఏపీఎం అంజయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ.. మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే వారిని చైతన్యం చేసి రాబోయే కాలంలో మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోకే బండి శివరాణి, మహిళా సంఘాల నాయకులు మద్దెపురం రేణుక, అండెం నరసమ్మ, అనసూర్య, లక్ష్మి, ఎల్లమ్మ, రాములమ్మ, పుష్పమ్మ పాల్గొన్నారు.



## విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు: డీఈవో


హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 2:



విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లైయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. సోమవారం హాలియాలోని కేజీబీవీ పాఠశాలను అయన సందర్శించారు. ఈసందర్భంగా తరగత గదులను, వంట గదులను, విద్యార్థులకు అందించే కూరగాయలను వివిధ నిత్యావసర సరుకులను నాణ్యతను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అహారం, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తగా ఉండాలని మంచి అహారాన్ని విద్యార్థులకు అందించాలని కేజీబీవీ సిబ్బందికి తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. వర్షాకాలంలో ఏమైనా సమస్యలు పాఠశాలలో కలిగినచో వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ హైమావతి, మంజూల, అనూష, కరుణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో రుణమాఫీ సర్వే

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 2:



అనుముల మండలం కొత్తపల్లి, పంగవానికుంట గ్రామాల్లో సోమవారం రుణమాఫీ సర్వేను నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సరిత తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలో రుణమాఫీ కానీ రైతుల వద్ద నుంచి ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. రైతులు సరైన పత్రాలను వ్యవసాయాది కారులకు అందించాలని ఈసందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

**బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, బండారు ఆగమయ్యగౌడ్, పంజాల వెంటకేశం, గూడూరు నిఖిల్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, నారగోని మహేష్‌గౌడ్, రాజేందర్ నాయక్, కాసుల రఘునందన్‌గౌడ్, ఎండి.మోహిన్, నర్సింహారెడ్డి, ఉప్పలయ్య తదితరులున్నారు. అదే విధంగా వెంకిర్యాల గ్రామంలో నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతి వేడుకల్లో గ్రామశాఖ అధ్యక్షులు ఆరె నర్సింహా, చెరుకు అచ్చయ్య, చింతల శ్రీనురెడ్డి, మాజీ ఎంపిటిసి గండు వసంత బసవయ్య, చెరుకు బాలరాజు, వట్టిపల్లి కుమార్, పాల భాస్కర్, నాశబోయిన శ్రావణ్, నీలకంటి ఆంజనేయులు, చెరుకు కుమార్, ముద్దగోని మల్లేశం, ఆకుల సత్యనారాయణ తదితరులున్నారు. కొండమడుగులో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో పంజాల ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి.అప్రోజ్ అలీ, తోట మహేష్, రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలుగౌడ్, బండమీది జ్యోతి శ్రీరామ్‌గౌడ్, మంద పెంటయ్య, కడెం బక్కయ్య, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, బండమీది బాలనర్సింహా, ఎండి.అప్సర్ అలీ, పంజాల పెద్ద శ్రీనివాస్‌గౌడ్, ఆరుమూళ్ల బాలరాజు, భువనగిరి రాజయ్య, కడెం జంగయ్య, కోట సత్తయ్య, సురేస్, గంజి శివ, ఆరుమూళ్ల భాస్కర్, పెంటబోయిన కార్తీక్, పెంటబోయిన రాము, వాకిటి మాధవరెడ్డి, సంకూరి నరేష్ తదితరులున్నారు.

# జలమయం అవుతున్న రోడ్లు

### పట్టించుకోని అధికారులు ...
### ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి నుండి మాండ్ర గ్రామానికి వెళ్ళే రహదారి కొద్ది పాటి వర్షాలకే పూర్తిగా జలమయం అయి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. నార్కట్‌పల్లి శివారులో జాలుగల్ల వద్ద మాండ్ర గ్రామానికి వెళ్ళే దారిలో కల్వర్టు నిర్మించక పోవడంతో పై నుండి వచ్చే కొద్దిపాటి వర్షానికి కూడా మాండ్ర రోడ్డుపై భారీగా నీరు చేరి వాహనదారులకు, పాదచారులకు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా మాండ్ర గ్రామానికి కొద్ది సంవత్సరాల క్రితం వేసిన రోడ్డే అయినా అది పూర్తిగా పాడవడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగడమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణమవుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో కూడా తమ సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా ప్రయోజనం లేకపోయిందని, ఇప్పుడు తమ మండలానికి చెందిన నాయకుడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిట్యాల -మాండ్ర, మాండ్ర-తిరుమలగిరి, జువ్విగూడెం బిటి రోడ్డు నిర్మించినప్పటికి నార్కట్‌పల్లి -మాండ్ర రోడ్డును మాత్ర ం చాలా సంవత్సరాలుగా పట్టించు కోకపోవడంతో రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారిందని అన్నారు. మాండ్ర నార్కట్‌పల్లి మధ్యలో చౌటబావి, సూర్యనగర్ కాలనీలను అనుసంధానం చేసే ఈ రోడ్డును మరమ్మతు చేయక పోవడంతో అక్కడి ప్రజలు నిత్యా వసరాలకు, వివిధ వ్యాపారాలకు నార్కట్‌పల్లికి రావాలంటే ప్రమాదాల బాట పట్టాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకు, వ్యవసాయ పనులకు ఇలా అనేక పనులకు ప్రజలకు రావడంతో పాటు, మాండ్ర గ్రామ శివారులో ఉన్న సోలార్ ప్లాంట్‌లో పని చేసే వందలాది కార్మికులు తమ నిత్యావసర వస్తువుల కొరకు కూడా నార్కట్‌పల్లికి రావడానికి ఈ రహదారిపైనే ఆధారపడి ఉన్నారు. నిత్యం ఎంతో మందికి అవసరాలను తీర్చే రోడ్డును పట్టించుకోవాలని తమ సమస్యలను పరిష్కరించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణం తో పాటు కల్వర్టును కూడా నిర్మించాలని కోరుతున్నారు. అయితే మన మండల వాసి అందరి నాయకుడు రోడ్డు భవనాల శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీరి సమస్యలు ఎప్పుడు పరిష్కారిస్తారో వేచి చూడాలి మరి....

## భారీ వర్షాలు ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి

: జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే



**బీబీనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** భారీ వర్షాలు, వరదలు ఉన్నందున బ్రిడ్జీలు, కాజువేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే అధికారులను ఆదేశించారు. సోమవారం బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామంలోని మూసీ బ్రిడ్జీని ఆయన సందర్శించారు. మూసీ ఉధృతిని ఆయన పరిశీలించి అధికారులతో సమీక్షించారు. వరదలు ఎక్కువంగా ఉన్నందున బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించరాదని, చేపల వేటకు మత్స్య కార్మికులు వెళ్లవద్దని, బారికేడింగ్ బందోబస్తుతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. వాగులు, వరద నీరు పొంగి పొర్లు తున్నందున వాటి దగ్గరకు వెళ్లవద్దని ఆయన సూచించారు. ముఖ్యంగా సెల్ఫీలు, ఫోటో గ్రాఫులు తీసుకోవద్దన్నారు. అనంతరం పోచంపల్లి మండలం రామానంద తీర్థ ఇనిస్టిట్యూసన్‌ను సందర్శించి వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యం సాధించాలని తెలిపారు. విద్యార్శినీ విద్యార్థుల వసతి గృహాలల్లో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో బీబీనగర్ తహశీల్దార్ శ్రీధర్, పోచంపల్లి తహశీల్దార్ బేగంపేట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడిఓ భాస్కర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## త్రైత సిద్ధాంత సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 2 :



త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్లగొండ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణాజన్మాష్టమి రోజు ఆగస్టు 26న సోమవారం నాడు కొండమల్లేపల్లిలోని నల్లగొండ పాత ఎస్ఎల్‌బీసీ ఆఫీస్ వద్ద వేదిక నిర్మించి, కొలువు తీర్చి స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 8వ రోజు సెప్టెంబర్ 2న సోమవారం శ్రీకృష్ణ ప్రతిమ ఉరేగింపు కార్యక్రమం వేదిక నల్లగొండ రోడ్డు పాత ఎస్ఎల్‌బీసీ ఆఫీస్ నుండి హైదరాబాద్ రోడ్డు మీదుగా బస్టాండ్ వరకు దేవరకొండ సినిమా హాల్ సాగర్ రోడ్డు మార్కెట్ యార్డు తిరిగి నల్లగొండ రోడ్డులోని కృష్ణ కొలువు వరకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పురవీధులలో అంగరంగా వైభవంగా జరిగింది. నేటి ఊరేగింపుతో కృష్ణాష్టమీ వేడుకలు ముగిశాయి. ఈ కార ్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి పాల్గొని స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించారు. పల్లకి మోశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్లగొండ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, పగిడిమర్రి వెంకటేశం, చంద్రమౌళి, చక్రధర్, రంగారెడ్డి, పరమేష్,కమలాకర్, తిరుమలేష్, అశోక్, కార్తీక్, అంజి, లింగస్వామి, వెంకటమ్మ, కవిత, పార్వతమ్మ, శ్వేత, సంగీత, బాల, లిలత తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టంపై నివేదికలు అందజేయాలి

-కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రభాతవార్త,సూర్యాపేట:** జిల్లాలో జరిగిన వరద నష్టంపై అంచనా వివరాలు ఇవ్వాలని, అలాగే సహాయ చర్యలు తక్షణం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఎంపీడీవోలకి కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం డ్రైనేజీలలో పూడికతీత ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహించాలని పంచాయతీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అధిక వర్షాల వల్ల వరదల వల్ల జరిగిన బ్రాహ్మణ నష్టం అలాగే గ్రామాలోల వరదల వల్ల జరిగిన పశువుల మృతి వివరాలను రెవెన్యూ పశుసంవర్ధక అధికారులు రేపు సాయంత్రం కల్లా నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. అధిన వర్షాల వల్ల నష్టపోయిన రైతంగానికి ప్రజలకు సకాలంలో సహాయం అందించడానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ పూర్తి నివేదికను రెండు రోజుల్లో అంచనా వేసి అందజేయాలని, దీనివల్ల నష్టపోయిన ప్రజలకు తగిన సమయంలో సహకారం అందించిన వాళ్ళం అవుతాం అని, అధికారులు చిత్తశుద్ధితో నివేదిక అందించాలని కలెక్టర్ కోరారు.

# అన్ని మతాలను గౌరవిస్తాం: ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

అన్ని మతాలను సమాన ప్రతిపదికన గౌరవస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు విజయగార్డెన్స్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు అన్ని వేళలా తనవంతు సహాయసహాకారాలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.దీపక్‌జాన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగాకృషి చేస్తానని, క్రైస్తవ సమాజం కోసం వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పలు సంక్షేమ పథకాలను రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ కాటం రాజు వినయదీస్, మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముండ్లగిరి కాంతయ్య, చిలుక విద్యాసాగర్, కమిటి సభ్యులు కేఎస్ విక్టర్, ధైద సల్మాన్‌రాజ్, ఎలిషాహెర్ని, చార్లెస్‌బెంజిమెన్, శ్యామ్, ఏసురత్నం, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# వారం రోజుల్లో గండ్లు పూడ్చేందుకు కృషి

**-వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-నష్టపరిహారము మంజూరు చేయిస్తా**

**-కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తీరని నష్టం**

**-మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**

*నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:*

మండలంలోని కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడటంతో సోమవారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి పరిశీలించారు. పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి మంత్రి గండ్లుపడ్డ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వారం రోజుల్లో గండ్లు పూడిపించి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాలేరు నుండి బ్యాక్ వాటర్ ఎక్కువగా రావడంతో ఎడమ కాలువకు గండి పడిందని, దీంతో 300 ఎకరాల వరకు వరి పోలాలు మునిగిపోయాయి అన్నారు. వరద నీరు కాగిత రామచంద్రపురం గ్రామంలోకి రాకపోవడంతో పెద్ద ప్రమాదము తప్పింది అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గం ప్రజలకు తీరని నష్టం జరిగిందన్నారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారము మంజూరు చేయిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామన్నారు. వరదకు గురైన ప్రాంతాలలో సర్వే నిర్వహించి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. భారీ వర్షాలు తీరని నష్టాన్ని కలిగించినందున సరిదిద్దే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. తిరిగి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ రమేష్, ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటీసీ బాణాల కవిత నాగరాజు, మాజీ వైస్ ఎంపీప బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అడీషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*చండూరు,2సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడీషనల్ కలెక్టర్ వి.పూర్ణచందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో భారీ వర్షాల కారణంగా నమోదు అవుతున్నటువంటి విష జ్వరాలు,ఇతర సీజనల్ వ్యాధుల గురించి చండూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాసరాజు,,డాక్టర్ సంధ్య బ్లేస్సిలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పిహెచ్‌సికు సంబందించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం వార్డులలో ఉన్న రోగులను ప్రాథమిక కేంద్రంలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ,గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని ,ఆశాలు,ఎన్ఎం, ఎంఎల్‌హెచ్ పిఎస్ గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిదంగా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో డెలీవరీలు పెంచాలని సూచించారు.



# బాధితులకు అండగా ఉంటాం

**-రైతులు అధైర్య పడొద్దు**

**-వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం**

**-తెలుగు రాష్ట్రాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు**

**-యుద్ధ ప్రాతిపదికన సాగర్ ఎడమ కాలువ గండి పూడ్చివేతకు చర్యలు**

**-రామాపురం క్రాస్ రోడ్ వద్ద కూలిన బ్రిడ్జి పరిశీలన**

**-వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**

*కోదాడ ప్రభాతవార్త:*

శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు రోడ్డు, బ్రిడ్జిలు ధ్వంసం అయ్యాయి. కోదాడ పట్టణం నుండి పలు గ్రామాలకు పట్టణాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి సోమవారం పలు ప్రాంతాలలో పర్యటించి నష్టాన్ని పరిశీలించడంతో పాటు బాధిత కుటుంబాలకు, రైతులకు తాము తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు భారీగా గండిపడటంతో దాదాపు 1000 ఎకరాలకు పైగా వరి పొలాలు నీటమునిగాయి. ఎడమ కాలువ వద్ద గండిపడిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. భారీ వర్షాలకకు పాలేరు రిజర్వాయర్ నుండి బ్యాక్ వాటర్ ఎడమ కాలువకు వస్తుండడం, పైనుంచి నాగార్జునసాగర్ నుండి కూడా నీళ్లు వస్తుండడంతో ఈ భారీ గండి పడిందని, మరో రెండు రోజులలో ఈ వరద ఉధృతి తగ్గిన తర్వాత వెంటనే ఎడమ కాలువ గండి పడిన ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. అధికారులను సాగర్ ఎడమ కాలువ లైనింగ్ తీరుతన్నుల్ని అడిగి తెలుసుకున్నారు.

-రైతులు అధైర్య పడొద్దు

---------------------

వరద ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షం కారణంగా చనిపోయిన వారి కుటుబబానికి రూ.5లక్షలు పరిహారం, పశువులు చనిపోతే రూ.50వేలు పరిహారం, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ళని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నిరంతరం అధికారులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు సకాలంలో అందించడం పట్ల అధికారులను అభినందించారు. వచ్చే రెండు మూడు రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

-ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంత పరిశీలన

-----------------------------------

తెలంగాణ ముఖద్వారమైన కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై బ్రిడ్జి కూలిపోయి ఆంధ్రా, తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి జరిగిన విషయంపై ఆరా తీశారు. తక్షణమే సహాయక చర్యలు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని కోదాడ, ఖమ్మం జాతీయ రహదారిపై తమ్మర గ్రామం వద్ద కూలిపోయిన బ్రిడ్జిను పరిశీలించారు. బ్రిడ్జి మరమ్మతులకై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి వెంట సూర్యాపేట జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్, సాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, నీటిపారుదల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



